

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

మంగళవారం 19 ఆగస్టు 2025




## పిజిఆర్ఎస్ వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

**చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన వినుతల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశిం చారు. స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన పి.జి.ఆర్.యస్ కార్యక్రమం లో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన అర్జీలను 324 జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్వీకరిం చారు. జిల్లా కలెక్టర్ వారితో పాటు జిల్లా జాయింటు కలెక్టరు జి.విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడేల్ తో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్య క్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ కరుణ కుమారి వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సంధర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్టకాల పరిమితులో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



తలకోన శ్రీ సిద్ధేశ్వరస్వామివారి

## ఆలయం పునర్నిర్మాణ పనులకు భూమిపూజ

వివరాలు 8లో..

పిజిఆర్ఎస్ అర్జీలకు గడువులోపు

## పరిష్కారం చూపాలి

**పిజిఆర్ఎస్కు 238 అర్జీలు**

**తిరుపతి కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపి మానవతా దృక్పదంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవరణంలో వారు కూర్చోడానికి వీలుగా కుర్చీలు, వైద్య ఆరోగ్య శాఖ వారిచే వైద్య శిబిరం, త్రాగునీటి సౌకర్యం, సూదురా ప్రాంతాల నుండి వచ్చు వారికి టి, కాఫీ ఏర్పాటు చేసి వచ్చిన అర్జీదారులకు అందించి ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారియొక్క సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓ లు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. ఈ సందర్భంగా పీజిఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్ధవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్. శుభం బన్సల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్రరెడ్డి, శివశంకర్ నాయక్, సుధారాణి, రోజ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదు చేసి అర్జీదారులకు రసీదులు అందించారు.




# సత్యవేడు సమస్యలపై జిల్లా అధికారులను కలిసిన ఎమ్మెల్యే

## అధికారులకు వినతిపత్రం సమర్పించిన ఎమ్మెల్యే ఆదిమూలం



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గం లో పలు సమస్యలు పరిష్కారం కోరుతూ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లా ఎస్పీ హర్షవర్షన్ రాజు, విద్యుత్ శాఖ సీఎండీ సంతోష రావులను కలిశారు. ఉదయం జిల్లా కేంద్రమైన తిరుపతి లోని కలెక్టర్, ఎస్పీ, విద్యుత్ శాఖ కార్యాలయాలకు ఎమ్మెల్యే ఆదిమూలం చేరుకొని సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గంలో పేదలకు ఇంటి పట్టాలు, స్మశాన సమస్యలు, ఇతర భూ సమస్యలు పరిష్కారం కోరుతూ జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, జేసీ శుభం బన్సల్‌లకు వినతి పత్రాన్ని అందించామన్నారు. నియోజకవర్గంలో శాంతి భద్రతకు సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీ హర్షవర్షన్ రాజు ను కోరుతూ వినతి పత్రం సమర్పించారు. పిచ్చాటూరు మండలం ముడియూరు లో ప్రభుత్వం మంజూరు చేసిన విద్యుత్ సబ్ స్టేషన్ కు త్వరగా టెండర్లు పిలిచి పనులు చేపట్టాలని కోరుతూ అర్జీ ఇచ్చారు. తన సమస్యలపై జిల్లా కలెక్టర్, జేసీ, ఎస్పీ, విద్యుత్ శాఖ సీఎండీ లు సానుకూలంగా స్పందించినట్లు, త్వరలో సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపినట్లు ఎమ్మెల్యే ఆదిమూలం వెల్లడించారు.

# అమరావతి కాలనీలో మెరుగైన సదుపాయాలు కల్పిస్తాం

**- మునిసిపాలిటీ పరిధిలోని 25 వార్డులలో ప్రతి ఇంటికి వాటర్ ట్యాప్ కనెక్షన్**
**- మునిసిపల్ కమిషనరు వి. శ్రీనివాసరావు**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 25 వార్డులలోను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఇంటికి వాటర్ ట్యాప్ కనెక్షన్, మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కుప్పం పురపాలక సంఘం పరిధిలోని అమరావతి కాలనీ నందు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఇతర ప్రజా ప్రతినిధులు విద్యుత్ లైట్స్ ప్రారంభోత్సవంలో భాగంగా అమరావతి కాలనీ నందు పర్యటిస్తున్న సమయములో అక్కడ ప్రజలు సమస్యల మీద కొన్ని వినతులు కోరారని తెలిపారు. అందులో భాగంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆదేశాల మేరకు సోమవారం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు కమిషనరు శ్రీనివాసరావు మునిసిపల్ సిబ్బంది అమరావతి కాలనీ నందు ప్రజలకు అందుబాటులో వుండి ప్రతి ఇంటికి వాటర్ ట్యాప్ కనెక్షన్, ప్రాపర్టీ ట్యాక్స్ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. అమరావతి కాలనీ నందు ప్రదాన రహదారులను జేసిబి సాయంతో శుభ్రపరిచి అన్ని మౌలిఖ సదుపాయాలను ఏర్పాటు చేస్తామని కమిషనరు తెలియ పరిచారు. రాబోవు రోజుల్లో మునిసిపాలిటీ పరిధిలోని 25 వార్డులలో కాలనీలలో ప్రతి ఇంటికి వాటర్ ట్యాప్ కనెక్షన్, ప్రజలకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తామని కమిషనరు తెలియపరిచారు.

# పిజిఆర్ఎస్ అర్జీలకు గడువులోపు పరిష్కారం చూపాలి



**శాఖల వారీగా అర్జీల వివరాలు :** రెవెన్యూ -130, పంచాయతీ రాజ్ -30, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ -15, హెూం శాఖ -13, సివిల్ సప్లైస్ -2, స్కూల్ ఎడ్యుకేషన్ -3, రూరల్ పావర్టీ-1, విద్యుత్ శాఖ- 3, ఏ పి ఎస్ డబ్ల్యు ఆర్ ఇ ఐ ఎస్ - 2, ఏపీఐఐసి-1, సోషల్ వెల్ఫేర్-1, ఎడ్యుకేషన్ -3, సర్వే ల్యాండ్ రికార్డ్స్- 6, విభిన్న ప్రతిభావంతుల శాఖ -1, సచివాలయ శాఖ -1, ఆర్టీసీ -1, జల వనరుల శాఖ -3, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ -4, రూరల్ డెవలప్మెంట్-2,జాతీయ రహదారులు-1, అటవీ శాఖ- 1, సమగ్ర శిక్షా అభియాన్ -2, మెప్మా -2, పబ్లిక్ హెల్త్ - 3, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ - 2, కార్మిక శాఖ -2, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ -2, టి టి డి - 1, మొత్తం 238 అర్జీలు రావడం జరిగిందని సంబంధిత అధికారులు వచ్చిన అర్జీల పై దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరైన వివిధ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేసిన విజయబాబు



**పుత్తూరు, మేజర్ న్యూస్:** పుత్తూరు మున్సిపాలిటీ లోని చెర్లోపల్లి ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలో విద్యార్థులకు సోమవారం తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు నోటు పుస్తకాలు, పెన్నులు,పెన్సిళ్లు తదితర విద్యా సామాగ్రి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెర్లోపల్లి, చిన్నరాజుకుప్పం, నెత్తం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అందులో భాగంగా ఇంతకు ముందు చెర్లోపల్లి స్కూలుకు బీరువా అందించినట్టు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ధనపాల్, చంద్ర యాదవ్,మధుసూదన్ రాజు, మణికంఠ,, పోతుగుంట రమేష్, శ్రీనివాస మందడి తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత సమయంలో రెవెన్యూ సమస్యలు పరిష్కరిస్తున్నాం..

## శ్రీకాళహస్తి ఆర్డీఓ ఎం.భాను ప్రకాశ్‌రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రజా సమస్యలు, ప్రజలిచ్చిన అర్జీలను పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం భాను ప్రకాశ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి లో జరిగిన రెవెన్యూ సదస్సులో ఇచ్చిన అర్జీలకు పరిష్కారం చూపిస్తున్నామని తెలిపారు. రెవెన్యూ సదస్సులో ఇచ్చిన అర్జీలను కొన్ని తిరస్కరించామని తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలో వినాయక చవితి ఉత్సవాలకు ప్రతి ఒక్కరు పర్మిషన్ తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సింహాచలం కండ్రిగ భూములను పరిశీలిస్తున్నామని, ఆ భూములు రెవిన్యూకు సంబంధం లేదని, ఫారెస్ట్ భూములని తెలిపారు. గతంలో జిల్లా కలెక్టర్ సింహాచలం కండ్రిగ భూములు కలెక్టర్ ఆర్డర్ ద్వారా రద్దు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు ప్రకారం గ్రామస్తులతో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. సింహాచలం కండ్రిగ గ్రామ రైతులకు వి ఎస్ ఎస్ సంఘాలు ద్వారా పనులు కల్పించి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలో సినిమా థియేటర్లపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఆటోలపై కొనసాగుతున్న స్పెషల్ డ్రైవ్..



**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్ :** తిరుపతి నగరంలో ఆటోల డ్రైవర్లు ప్రయాణికులు భక్తుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్న తీరును తిరుపతి ట్రాఫిక్ పోలీసులు, రవాణా శాఖ అధికారులు రోజురోజుకు ఎండ కడుతున్నారు. ఈనెల 12వ తేదీ నుంచి సోమవారం వరకు ప్రతిరోజు నగరంలో ఆటో డ్రైవర్ల పై స్పెషల్ డ్రైవ్ ట్రాఫిక్ పోలీసులు డి.ఎస్.పి రామకృష్ణ ఆచారి నేతృత్వంలో సీఐ సంజీవ్ కుమార్ ట్రాఫిక్ ఎస్ఐలు సిబ్బంది నిర్వహిస్తున్నారు. నగరంలోని రైల్వే స్టేషన్ పూర్ణకుంభం సర్కిల్ అన్నమయ్య సర్కిల్ తో పాటు గరుడ సర్కిల్ వద్ద ఆటోలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి రామకృష్ణమాచారి మాట్లాడుతూ రోడ్డుమీద నిర్లక్ష్యంగా ఆటోలను డ్రైవింగ్ చేసిన ప్రయాణికుల పట్ల నిర్లక్ష్యంగా దురుసుగా వ్యవహరించిన అలాంటి వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చి హెచ్చరించడం జరిగిందన్నారు. స్పెషల్ డ్రైవ్ లో 270 ఆటోల నుండి అపరాధ రుసుము వసూలు చేయడం జరిగింది. 27 ఆటో లను సిజ్ చేశారు.

# జంతర్ మంతర్ వద్ద బీసీ నాయకుల ధర్నా

**- విజయవంతమైన బీసీ గర్జన - రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, సత్యనారాయణ**



**చిత్తూరు బ్యూరో, మేజర్ న్యూస్:** బీసీల రిజర్వేషన్ అంశాన్ని ప్రధాని నరేంద్ర మోడీ దృష్టికి తీసుకెళ్తాం మని రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, సత్యనారాయణ తెలిపారు. బీసీ రిజర్వేషన్ కల్పించాలంటూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యంలో సోమవారందక్షిణాది రాష్ట్రాల ఇంచార్జ్ పి. షణ్ముగం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు వై నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా లిఅధ్యక్షురాలు నూకాలమ్మ ఆధ్వర్యంలో బీసీ నాయకులతో ఢిల్లీ జంతర్ మంతర్ లో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య బిజెపి రాజ్యసభ సభ్యులు సత్యనారాయణ రావు ఈ కార్యక్రమంలో పాల్గొని సంపూర్ణమైన మద్దతు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దేశ జనాభాలో 56 శాతం ఉన్న బీసీ వర్గాల న్యాయమైన హక్కుల కోసం భారతీయ జనతా పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ కట్టుబడి ఉన్నారని తప్పకుండా పార్లమెంటు సభ్యులుగా మిగతా బీసీ పార్లమెంటు సభ్యులు అందర్నీ కలుపుకొని కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీతో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తొందరలోనే పార్లమెంట్ అఖిలపక్ష కమిటీ బీసీ పార్లమెంటు సభ్యులతో ప్రధానమంత్రిని కలుస్తామని కలుస్తామని తెలియజేశారు. దక్షిణాది రాష్ట్రాల జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఇన్చార్జి షణ్ముగం మాట్లాడుతూ40 సంవత్సరాల బిసి జాతీయ నాయకులు పార్లమెంట్ సభ్యులు ఆర్ కృష్ణయ్య పోరాటంతోనే, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వపరంగా బీసీలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. చట్టసభల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని 40 సంవత్సరాలుగా పోరాడుతున్నామని, మహిళా రిజర్వేషన్ కల్పించాలని, బీసీ కులగలను చేపట్టాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఢిల్లీ ఆంధ్ర భవన్ అంబేద్కర్ ఆడిటోరియంలో బిసి జాతీయ సెమినార్ విజయవంతం చేయనట్లు చెప్పారు. ఇంత పెద్ద మొత్తంలో ధర్నా విజయవంతం చేసిన బీసీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా బీసీ నాయకులతో పాటు వందలాది మంది మహిళలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి గుడి ప్రారంభోత్సవం



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కమ్మవారిపాళెం పంచాయతీ పరిధిలోని గుత్తావారిపాళెం వద్ద ఉన్న సవిఆనంద యోగ వేదాంత తపశ్విని ఆశ్రమంలో అయ్యప్పస్వామి గుడిని శస్త్రోక్తంగా ప్రారంభిచారు. సోమవారం ఉదయం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అయ్యప్పస్వామి విగ్రహానికి ప్రత్యే పూజలు నిర్వహించి ఆలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ డైరెక్టర్ ప్రహల్లాదరెడ్డి, తానంకి నానాజి, సూరపనేని రామచంద్రరావు, పెనుబోలు జానకిరామిరెడ్డి, వెదనపర్తి భాస్కర్‌రెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బస్సు ఢీకొని కార్మికుడికి గాయాలు



**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని విందూరు రోడ్డు కూడలి వద్ద విద్యానగర్ ఎన్‌బికె ఆర్ కళాశాల బస్సు ఢీకొనడంతో కార్మికుడు తీవ్రంగా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. సోమవారం ఉదయం విందూరు నుండి గూడూరుకు వచ్చే కూడలి వద్ద కుంపటి శివయ్య అనే వ్యక్తి వేములపాలెం నుండి గూడూరుకు సైకిల్ పై వెళుతుండగా బస్సు డీ కొట్టినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో శివయ్యకు కాలు విరగగా, గూడూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించి చికిత్స చేయించినట్లు తెలిపారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## శ్రీ కొండమల్లీ శ్వర స్వామికి అభిషేకం పూజలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి అభిషేక పూజలు చేశారు. సోమవారం శ్రీ కొండమల్లీ శ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.

## పిఎస్‌హెచ్‌ఎంల సమస్యలు పరిష్కరించండి

**- ఏపీ పీఎస్ హెచ్‌ఎం ఫోరం డిమాండ్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** పిఎస్‌హెచ్‌ఎంల సమస్యలపై ఏపీ పీఎస్ హెచ్‌ఎం ఫోరం రాష్ట్ర కార్యవర్గ అంతర్జాల సమావేశం జరిగింది. రాష్ట్ర విద్యాశాఖ వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నట్లు సమావేశం తీర్మానించినట్లు ఏపీ పీఎస్ హెచ్‌ఎం ఫోరం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సివి ప్రసాద్, వెంకటేశ్వరరావు రాష్ట్ర కార్యదర్శి పోతుగుంట చిట్టిబాబు తెలిపారు. ఇప్పటికీ పలు జిల్లాలలో పిఎస్ హెచ్‌ఎం లకు పెండింగ్ ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జాబ్ చార్ట్ ,5వ తరగతికి సంబంధిత సబ్జెక్టు మాత్రమే బోధన, హై స్కూల్ లో ఉన్న 1 నుండి 5వ తరగతి వరకు ఒక యూనిట్ గా చేసి ప్రత్యేక డైస్ కోడ్ ఇవ్వాలని మొదటి దశ ప్రధాన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. సదరు డిమాండ్లపై మండల, జిల్లా ,రాష్ట్రస్థాయిలో వినతి పత్రాలు విద్యాశాఖ అధికారులకు ఈనెల 21,25, 30 తేదీలలో ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.

## రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులుగా నాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరణ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం ఎంఎం విలాసం పంచాయతీ గుట్ట కింద ఇండ్లు గ్రామానికి చెందిన రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులుగా సోమవారం నాగేశ్వరరాజు పది బాధ్యత చేపట్టారు. స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ విజయవాడ ఆఫీస్ నందు చైర్మన్ పి కృష్ణయ్య ఐఏఎస్ రిటైర్డ్ మెంబెర్ సెక్రటరీ శరవణన్ ఐఎఫ్ఎస్సి ఎమ్మెల్సీ నాగబాబు సమక్షంలో స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు డైరెక్టర్గా ఛార్జ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, మాజీ సర్పంచ్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ తపాలా శాఖ ప్రజల సౌకర్యార్థం తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమా సౌకర్యం



**కోట మేజర్‌న్యూస్:** భారతీయ తపాల శాఖ ప్రజల సౌకర్యార్థం తక్కువ ప్రీమియంతో ఎక్కువ ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు గూడూరు పోస్టల్ సూపరిరెండెంట్ యల్ వి మురళి కుమార్ తెలిపారు. కోట సబ్ పోస్ట్ ఆఫీస్ లో సోమవారం కోట మండల పరిధిలోని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ లకు, పోస్టల్ ఏజెంట్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పోస్టల్ సూపరిండెంట్ మురళి కుమార్ మాట్లాడుతూ ప్రమాద బీమా కింద 350 రూపాయలకు ఐదు లక్షల ప్రమాద బీమా, 500 రూపాయలకు 10 లక్షల రూపాయలు ప్రమాద బీమా, 750 రూపాయలకు 15 లక్షల రూపాయలు ప్రమాద బీమా జాతీయ తపాల శాఖ ఇవ్వడం జరుగుతుందన్నారు. అంగవైకల్యం కలిగిన ప్రమాద బీమా చెల్లించడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో గూడూరు పోస్టల్ ఇన్స్పెక్టర్ జి ప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రపంచ దోమల దినోత్సవం పురస్కరించుకొని కలెక్టర్ బ్యానర్ ఆవిష్కరణ

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ డా. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డా. బాలకృష్ణ నాయక్‌తో కలిసీ ఆగష్టు 20 తేది న ప్రపంచ దోమల దినోత్సవంను పురస్కరించుకొని బ్యానర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగష్టు 20వ తేదీన ప్రపంచ దోమల దినోత్సవం ను జరుపుకుంటున్నామన్నారు. సర్ రోనాల్డ్ రాస్ అను శాస్త్రవేత ఆడ అనాఫీలిస్ దోమ ద్వారా మలేరియా వ్యాప్తి చెందుతుందని గుర్తించిన రోజును ప్రపంచం దోమల దినోత్సవంగా పాటించడం పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ నీటి నిలువలు లేకుండా,దోమలు వృద్ధి చెందకుండా చూడాలి,దోమతెరలు వాడాలి, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి, నీటి నిలువలు ఎక్కువ రోజులు నిలువ లేకుండా చూసుకోవాలి, అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, ప్రజలకు దోమల ద్వారా వచ్చు వ్యాధు ల పై అవగాహన కల్పించాలని, దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని, తెలియజేసారు. ఈ కార్యక్రమం లో సబ్ యూనిట్ ఆఫీసర్స్ ,ఆరోగ్య పర్యవేక్షకులు పాల్గొన్నారు.




## వేదాల సదృశ్యాలే ఆగమాశాస్త్రాలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** వేదాలు సాక్షాత్తు భగవంతునిచే ఉపదేశించబడినవని, వాటి సదృశ్యాలే ఆగమాశాస్త్రాలని మైలాపురం సంస్కృత కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.అరుణసుందరం తెలిపారు. జాతీయ సంస్కృత వర్సిటీలో సోమవారం రెండు రోజులు పాటు జరగనున్న చతురాగమ జాతీయ సదుస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి అతిథులతో కలసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వేదాలు భారతీయ సంస్కృతికి దర్పణాలని, ఆగమాలలో భగవంతునికి రూపకల్పన చేయడిందన్నారు. వైఖానస, పాంచారాత్ర, శైవ, తంత్రసార ఆగమాలు వేద సదృశ్యాలేనని తెలిపారు. అగామాల అధ్యయనం అత్యంత ఆవకశ్యకమని చెప్పారు. ఆగమోక్త అంశాలపై పరిశోధనలు జరగాలని కోరారు. అనంతరం వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆగ్రశాస్త్ర సంరక్షణ కొరకు, గ్రంథాల ముద్ర కొరకు వర్సిటీ కృషి చేస్తోందన్నారు. త్వరలో ఆగమ ప్రదర్శనశాల కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఎస్వీ వేదపాఠశాల ప్రిన్సిపల్ కుప్పా శివ సుబ్రమణ్య అవధాని, ఆగమవిభాగ అధ్యక్షులు విష్ణుభట్టాచార్యులు, డీన్ రజనీకాంత్ శుక్లా, పలు ప్రాంతాల నుంచి విచ్చేసి ఆగమపండితులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సిబిఐసి భూములకు పరిహారం ఇవ్వాలి

**గూడూరు, మేజర్‌న్యూస్:** చెన్నై – బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ (సిబిఐసి) కోసం ప్రభుత్వం తీసుకున్న భూములకు పరిహారం ఇవ్వాలని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. సోమవారం ఉదయం కోట మండల పరిధిలోని గున్నంపడియ గ్రామానికి చెందిన రైతులు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం ఏవో శిరీషను కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా న్యాయవాది అమృత్ మాట్లాడు తూ ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములు తీసుకుని పరిహారం ఇవ్వకుండా అధికారులు జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. సర్వే నంబర్లు 814, 811, 822, 824, 697, 807, 698, 817, 815 లలో 200 ఎకరాలు సేకరించినట్లు తెలిపారు. అయితే ఇప్పటి వరకు నష్టపరిహారం ఇవ్వాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సాగుబడిలో ఉన్న రైతుకు ఎకరాకు 8 లక్షల రూపాయలు చెల్లిస్తామని జిఓ ఇచ్చిందన్నారు. ప్రభుత్వం జిఓ ఇచ్చిన అమలు చేయకుండానే భూములు బలవంతంగా స్వాధీనం చేసుకుంటున్నారని వాపోయారు. ఇప్పటి వరకు రైతులకు అధికారులు నష్ట పరిహారం చెల్లించకుండా జాప్యం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తమ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## వైకాప నాయకుడు వేమారెడ్డి అరెస్ట్



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజి చిల్లకూరు పిఎసిఎస్ ఛైర్మెన్ వేమారెడ్డి కుమారస్వామిరెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం ఉదయం తన నివాసంలో వేమారెడ్డిని చిల్లకూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల మోమిడి గ్రామంలో మండల మైనారిటీ నాయకులు జాకీర్ నివాసంపై మత్స్య కారులు దాడి చేసిన సంఘటనలో వేమారెడ్డి ప్రమేయం ఉన్నట్లు బాధి తుల ఫిర్యాదు మేరకు కేసు నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వేమారెడ్డిని చిల్లకూరు పిహెచ్‌సిలో పరీక్షల అనంతరం కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు.

**NAIDUPET MUNICIPALITY**

**5th Call Tender Notice No. NIT No 005/2020-21/15FC/ AE-NPT-NMC, Dated: 18.08.2025**

**Commissioner, Naidupeta Municipality has invited tenders for 1 work – 1 Work vide Tender Notice Roc. No. 30/15FC/ 2025, Dated: 18.08.2025**

| | |
|---|---|
| Bid Document Downloading Start Date | : 19.08.2025 From 10.00 AM |
| Bid Document Downloading End Date | : 19.08.2025 Upto 04.00 PM |
| Last Date & Time for Receipt of Bids | : 25.08.2025 Upto 5.00 PM |
| Technical bid opening date and time | : 25.08.2025 After 5.30 PM |

Further details can be seen at 'e' Procurement Market place and Office Notice Board @ http:// tender. eprocurement. gov.in

Phone No : 9440117859

Sd / SK.FAZULULLA
Municipal Commissioner
Naidupeta Municipality.

## అర్హులైన వికలాంగులకు పెన్షన్ అందుతుంది... ఆందోళన చెంద వద్దు

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** అర్హులైన ప్రతి విభిన్న ప్రతిభావంతునికి ప్రభుత్వంనిబంధనల మేరకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేస్తామని, ఆందోళన చెందనవసరం లేదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా సచివాలయంలోని పిజిఆర్ఎస్‌లో భాగంగా సుమారు 50 మంది ఆరోగ్య పింఛన్ కేటగిరికింద



వికలాంగులు తమకు పెన్షన్ వెరిఫికేషన్‌లో భాగంగా తలెత్తిన సమస్యలను వివరిస్తూ కలెక్టర్‌కు అర్జీలని సమర్పించారు. వికలాంగుల సమస్యలను కలెక్టర్ చాలా ఓర్పుతో విన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వారు ఆరోగ్య పింఛన్లను, వికలాంగుల పెన్షన్లను వెరిఫికేషన్ రీ అసైన్మెంట్ కొరకు ఆదేశాల జారీ చేసి ఉన్నారు. ఈ ఆదేశాల ప్రకారం ప్రత్యేక వైద్య బృందాల ద్వారా ఆరోగ్య పింఛన్లను పింఛనుదారులు సదరన్ క్యాంపు ద్వారా జిల్లాలో వికలాంగుల పెన్షన్లకు సంబంధించిన కార్యక్రమం చేపట్టారని, అందులో భాగంగా పెన్షన్‌దారుల వివరాలను అర్హతను పరిశీలిస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్ధిదారులలో ఎవరయినా అర్హులు కారని భావించడం జరిగితే వారికి నోటీసులు ఇస్తామని, నోటీసు ఇచ్చినంత మాత్రాన పెన్షన్లు నిలిపివేస్తారన్న అపోహతో భయాందోళనకు గురి కావద్దన్నారు. గ్రామస్థాయిలో పంచాయతీ సెక్రటరీ ద్వారా, మండల స్థాయిలో ఎంపిడిఓల ద్వారా క్షేత్ర స్థాయిలో పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికీ నిబంధనల మేరకు పెన్షన్ అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పీడీ శ్రీదేవి, డిసిహెచ్ఎస్ ప్రభావతి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగం

**కేవీబిపురం, మేజర్‌న్యూస్:** మండలంలో అకాల వర్షాలు కురవడంతో వరి, సజ్జ పంటలు వేసిన రైతులకు పైరు పూర్తిగా దెబ్బతినిందని భారీగా నష్టపోయామని రైతులంతా కన్నీరు మున్నీరు అయ్యారు. చేతికొచ్చి వరి పంట కోసేటప్పుడు వరి పైరు పూర్తిగా నీళ్లలోనే పడిపోయిందని దానితో పాటు సీజన్‌కు సంబంధించిన సజ్జ పంట వెన్ను దశలో పోయిందని



సోమవారం సాయంత్రం పలు రైతులు చెబుతూ ఈ వర్షంతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు రైతులు చెప్పడం జరిగింది. అప్పులు చేసి మరి చేసి సజ్జ పంటపై పెట్టుబడి పెట్టి పంట దిగుబడి వచ్చే సమయానికి ఇలా అకాల వర్షాలతో సజ్జ పంట పూర్తిగా నష్టపోయిందని రైతులు తమ గోడును పత్రికా విలేకరులకు వెల్లువిచ్చుకున్నారు. అకాల వర్షాలతో పంట యొక్క నష్టంను ప్రభుత్వం అంచనా వేసి అలాగే పంట నష్టాన్ని పరిశీలించి రైతులకు నష్టపరిహారాన్ని ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని కలత్తూరు, రాయిపేడు గ్రామాలలోని రైతులు కోరుతున్నారు. ఈ అకాల వర్షాల వల్ల పంటనష్ట విపత్తును మండల యొక్క తహసీల్దారు సకాలంలో అంచనా వేయించి ప్రభుత్వానికి నివేదికను తెలియపరచి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారాన్ని ఇప్పించి రైతులను ఆదుకునేలా చేయాలని మండల రైతు సంఘాలు, రైతులు కోరడం జరిగింది.

## తాతయ్యగుంట గంగమ్మకి వెండి పట్టీల బహుకరణ

**తిరుపతి, క్రైమ్, మేజర్‌న్యూస్:** తాతయ్యగుంట గంగమ్మ అమ్మవారికి తెలుగుదేశం పార్టీ నగర ప్రధానకార్యదర్శి నైనార్ మహేష్‌యాదవ్, అనిత దంపతులు 450 గ్రాముల విలువచేసే



వెండి పట్టీలను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చేతుల మీదుగా బహుకరించారు. సోమవారం నైనార్ మహేష్‌యాదవ్ దంపతులు ఎమ్మెల్యే శ్రీనివాసులు కూటమి నాయకులతో కలిసి గంగమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ జయకుమార్‌కు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చేతుల మీదుగా వెండి పట్టీలను అందజేశారు. నాయకులకు ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే శ్రీనివాసులు మాట్లాడుతూ గంగమ్మతల్లి ఆశీస్సులతో తిరుపతి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆనందంగా ఆయురారోగ్యాలతో ఉండాలని మనసారా కోరుకున్నట్లు చెప్పారు. గంగమ్మ తల్లి ఆశీస్సులతోనే వర్షాలు కురుస్తున్నాయని, రైతులు ప్రజలు అంత ఆనందంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలోశాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, డిప్యూటీ మేయర్ ఆర్ సీ ముని కృష్ణ, అరణి జగన్, చింతా భరణి యాదవ్, దొడ్డారెడ్డి శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్ఐఎంసీ టాపర్‌ను సన్మానించిన సామాజిక సేవా కార్యకర్త

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు పట్టణానికి చెందిన శేగు పవన్‌కుమార్ అమృత కుమార్తె దర్శిని ప్రియ రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజ్ ఎంట్రెన్స్ ఎగ్జామ్‌లో సౌత్ ఇండియాలో టాప్ ముగ్గురు విద్యార్థుల్లో ఒకరుగా నిలిచారు. ఈ అమ్మాయి పలమనేరులోని



ఈమాస్విస్ రెఫరల్ హైస్కూల్‌లో 7వ తరగతి చదువుతున్నది. పురస్కరించుకొని పలమనేరు సామాజిక సేవాకార్యకర్త మధు మోహన్ రావు అమ్మాయి ప్రతిభను గుర్తించి శాలువా కప్పి, మెమెంటో ఇచ్చి సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు గెలుచుకోవాలని పైచదువులకు వెళ్లి బాగా చదువుకోవాలని అమ్మాయిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అమ్మాయి తల్లిదండ్రులు, మధుమోహన్ రావు పాల్గొన్నారు.

## బంగారు కుటుంబాలకు వైద్యులు మార్గదర్శకులు కావాలి

### మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4లో బంగారు కుటుంబాలకు వైద్యులు అందరూ మార్గదర్శకులు కావాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య వైద్యులకు పిలుపునిచ్చారు. ఆదివారం రాత్రి ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఆప్నా నిర్వహించిన సి.ఎం.ఈ. కార్యక్రమంలో కమిషనర్ పాల్గొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలు లేని సమాజాన్ని





ఏర్పాటు చేయడం కోసం పి4 ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వైద్యో నారాయణ హరి అన్న నానుడిని నిజం చేస్తూ వైద్యులు అనేక సేవలు అందిస్తున్నారని అన్నారు. అదే విధంగా వైద్యులు ముందుకు వచ్చి బంగారు కుటుంబాలకు అండగా నిలిచి ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని, పేదల జీవితాల్లో వెలుగులు నింపాలని అన్నారు. ఇందుకు స్పందించిన వైద్యులు ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఆప్నా సంయుక్తంగా ఈ కార్యక్రమంలో భాగస్వాములపై బంగారు కుటుంబాలకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నగర అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఆర్.రెడ్డి, ఆప్నా అధ్యక్షులు డాక్టర్ రవి రాజు, డాక్టర్ వెంగమ్మ, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ జనార్దన్, డాక్టర్ ఆశాలత, డాక్టర్ వెంకటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## శేషాచల అరుదైన జంతుజాతుల పరిరక్షణపై పార్లమెంటులో ప్రస్తావన

### అటవీ భూముల ఆక్రమణలపై ఎంపీ గురుమూర్తి ఆందోళన

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** శేషాచల జీవవైవిధ్య అభయారణ్యం లో అంతరించిపోతున్న మూషిక జింక, బంగారు బల్లి, దేవాంగ పిల్లి, రంగుల ఉడుత, పసుపు గొంతు పిగిలిపిట్ట వంటి అరుదైన జంతు జాతుల పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో తెలియజేయాలని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పార్లమెంటులో అడిగారు. అలాగే ఈ జంతువుల సంఖ్య పెరిగేందుకు చేపడుతున్న పరిశోధనలు, పర్యవేక్షణ కార్యక్రమాలు, అభయారణ్య అభివృద్ధిపై వివరాలు కోరారు. వన్య ప్రాణుల రక్షణ, వేటగాళ్ల నిరోధం, ప్రజల భాగస్వామ్యం వంటి చర్యల కోసం నిధులు కేటాయించారా అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు స్పందించిన కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ సమాధానం ఇచ్చారు. శేషాచల అభయారణ్యంలో పరిరక్షణ చర్యలకు రాష్ట్రాలకు 'వన్యప్రాణుల నివాసాల అభివృద్ధి' పథకం కింద ఆర్థిక సహాయం అందుతున్నదని తెలిపారు. భారత జంతు శాస్త్ర పరిశోధనా సంస్థ జంతు వైవిధ్యంపై అధ్యయనం చేస్తుండగా, ఐజర్ పక్షుల శబ్దాల ఆధారంగా జీవ ధ్వని



శాస్త్ర సాంకేతికత ద్వారా సర్వేలు నిర్వహిస్తున్నదన్నారు. అటవీ భూముల వినియోగం కారణంగా కలిగే నష్టాన్ని తగ్గించేందుకు కాంపా చట్టం కింద నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరాల్లో మొత్తం రూ.121.63 కోట్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అథారిటీకి మంజూరు చేశామని మంత్రి పేర్కొన్నారు. తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి మాట్లాడుతూ శ్రీకాళహస్తి మండలం సింహాచల ఖండ్రిగలో 125 ఎకరాల రక్షిత అటవీ భూమిని టిడిపి ప్రజాప్రతినిధి కొల్లగొట్టే ప్రయత్నాలపై ఎంపి గురుమూర్తి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అధికారాన్ని అడ్డంపెట్టుకొని భారీ ఎత్తున అటవీ భూమిని సొంతం చేసుకునే ప్రయత్నాలని సంబంధిత అధికారులు అడ్డుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అటవీ భూములు రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తుంటే మరోపక్క టిడిపి నాయకులు కోట్లాది రూపాయల భూములని కొల్లగొట్టడం దుర్మార్గమన్నారు. రక్షిత అటవీ భూములను కాపాడడం సంబంధిత అధికారుల బాధ్యతని ఆయన గుర్తు చేశారు. అలా చర్యలు తీసుకోని పక్షంలో పెద్దఎత్తున ఆందోళనలకు శ్రీకారం చుట్టవలసి వస్తుందని, అవసరమైతే కేంద్ర అటవీ శాఖ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.

# పార్టీలో కష్టపడి పనిచేస్తేనే పదవులు వస్తాయి

## రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ హరిప్రసాద్



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీలో ప్రతి కార్యకర్త కష్టపడి పని చేస్తే పదవులు వారిని వెతుక్కుంటూ వస్తాయని ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు, రాష్ట్ర హస్తకళల కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ అన్నారు. సోమవారం జనసేన జండాగర్జన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పుంగునూరు నియోజకవర్గ జనసేన నాయకుడు కోలా సోమశేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కల్లూరు నుంచి రోడ్‌షో ప్రారంభమై సోమలమండలం సూరయ్యగారిపల్లి వద్ద 100 అడుగుల జనసేన జెండాను ఆవిష్కరించారు. అనంతరం సోమల బస్టాండు, చౌడేపల్లి బస్టాండ్ సర్కిల్ వద్ద జనసేన జండాలను ఆవిష్కరించారు. అనంతరం పుంగనూరులోని తూర్పు మగసాల వద్ద ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంట్ పరిశీలకులు అతికారి కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పుంగనూరు పురవీధుల్లో బైక్‌ర్యాలీ నిర్వహించి స్థానిక శ్రీరస్తు కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. రాజంపేట పార్లమెంట్ పరిశీలకు అతికారి కృష్ణ మాట్లాడుతూ జనసేనపార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత పవన్



కళ్యాణ్ పార్టీ బలోపేతానికి ప్రత్యేకమైన చర్యలు చేపట్టారన్నారు. రాష్ట్ర అధికారప్రతినిధి కీర్తన మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గంలో జనసేన జండాగర్జన కార్యక్రమాన్ని చూస్తుంటే తాము పుంగనూరులో ఉన్నామా తిరుపతిలో ఉన్నామా అనిపిస్తోందన్నారు. కోలా సోమశేఖర్ మాట్లాడుతూ జనసేన పార్టీలోకి వచ్చింది పవన్ కళ్యాణ్ ఆశయాలను చూసి ప్రజలకు మంచి చేయాలని లక్ష్యంతోనే వచ్చానన్నారు. అనంతరం డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్క జనసైనికుడు, వీరమహిళ పవన్‌కళ్యాణ్ ఆశయాలను దృష్టిలో పెట్టుకొని పార్టీ కోసం పని చేయాలన్నారు. పుంగనూరు నియోజకవర్గంలో పార్టీని నిలబెట్టిన నియోజకవర్గ ఇన్చార్జ్ చిన్న రాయల్, పగడాల రమణ రాయల్, గందోడి చరణ్ రాయల్, కుమార్, నాగభూషణ్ మండల అధ్యక్షులు అందరూ ఎంతగానో కృషి చేశారు. వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జనసేన పార్టీలో పదవులపై దృష్టి పెట్టకుండా పార్టీ అభివృద్ధి కష్టపడుతున్న వారిని అధిష్టానమే గుర్తించి పదవులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పార్టీలో పదవులు ఆశించి రావద్దని పార్టీ అభివృద్ధికి ప్రజల సంక్షేమం కోసమే పార్టీలకు రావాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలం కబ్జా... ప్లాట్లు వేసి అమ్మకం

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:**

పెద్దపంజాణి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల మరియు ప్రభుత్వ స్థలం కబ్జా చేసి విచ్చలవిడిగా ప్లాట్లు వేసి విక్రయించి సొమ్ము చేసుకుంటున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదని పెద్దపంజాణి గ్రామస్తులు తెలిపారు. పెద్దపంజాణి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం, గ్రామ సచివాలయానికి కూత వేటు దూరములో ఓ వ్యక్తి ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసుకుని ఇంటి జాగాల రూపంలో అమ్ముకుని సొమ్ము గడిస్తున్నాడని, ఈ విషయంపై గ్రామస్తులు నిలదీస్తే వారికి లీగల్ నోటీసులు పంపించాడని గ్రామస్తులు వాపోతున్నారు. కబ్జా గురించి అతనిని ఎవరైనా ప్రశ్నిస్తే వారికి కూడా లీగల్ నోటీసులు పంపుతున్నా పంపుతున్నాడని తెలిపారు. ఈ విషయంపై గతంలో సుమారు 200 మంది గ్రామస్తులు తహసిల్దార్‌కు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు . కానీ వారి నుండి ఇంతవరకు ఎటువంటి స్పందన లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాన్ని మరియు పాఠశాల స్థలాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



# ఇండియాలో తయారయ్యే వస్తువులు కొనుగోలు చేయండి

## పసుపులేటి హరిప్రసాద్

**తిరుపతి కల్చరల్, మేజర్‌న్యూస్:** తిరుపతిలో మేక్ ఇండియా మై ఇండియా నినాదంతో



ఇండియాలో తయారవుతున్న వస్తువుల ప్రతి హిందువు కొనాలని ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక త్యాగరాజు మండలంలో రాయల్ చేనేత హస్తకళ ప్రదర్శన, అమ్మకం ఎక్స్ ప్రో 2025 ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి అందుబాటులో నాణ్యత మన్నిక కలిగిన వస్తువులను ఇక్కడ లభ్యమవుతుందన్నారు. కలంకారి లేడీస్ టాప్ అండ్ షర్ట్స్ ఒక గ్రాము గోల్డ్ జ్యువెలరీ, బెంగాలీ శారీస్, పెరికోట్ ఐటమ్స్, పికెల్స్ కొయ్యబొమ్మలు, వరంగల్ టవల్స్, చీరాల డ్రెస్ మెటీరియల్స్, ఢిల్లీ రెడీమేడ్ మెటీరియల్స్, తదితర వస్తువులు ఇక్కడ లభ్యమవుతుందన్నారు. శ్రీకాంత్ రాయల్, జితేంద్ర, జగన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 7వ తేదీ వరకు ఈ అమ్మకాలకు జరుగుతుందని వివరించారు. తిరుపతి పరిసర ప్రాంత ప్రజలు ఈ చేనేత ప్రదర్శన సందర్శించి కొనుగోలు చేయాల్సిందిగా ఆయన కోరారు.



# ఆటోను ఢీకొన్న ఇసుక టిప్పర్... 11 మందికి గాయాలు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కత్తర్లపల్లి సమీపంలో ఆటోను టిప్పర్ ఢీకొనడంతో 11మందికి గాయాలైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే పెద్ద వెలగటూరు గ్రామానికి చెందిన అమర్నాథ్ భార్య సంపూర్ణమ్మ(47) వెంకటచలపతి భార్య జహిక(34) శ్రీనివాసులు భార్య రత్నమ్మ(43) సుబ్రహ్మణ్యం కుమార్తె ఉదయ్ కుమారి(28) సంపల్లీ కి చెందిన గురివిరెడ్డి భార్య చిన్న పాపమ్మ(60) గురువు రెడ్డి కుమారుడు గంగిరెడ్డి(40) చిన్న వెలగటూరు కు చెందిన వెంకటరమణ భార్య చిన్న పాపమ్మ (45), మణి గట్టుమిట్టకు చెందిన వెంకటరమణ భార్య లక్ష్మమ్మ(60), సంజీవప్ప కుమారుడు వెంకటరమణ(65), వెంకటప్ప భార్య నారాయణమ్మ(75) రాము కుమారుడు రమేష్ బాబు(35) ఆటోలో వెళుతుండగా టిప్పర్ ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు హుటాహుటిన పుంగనూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.





# శ్రీసిటీలో శాశ్వత అగ్నిమాపక కేంద్రానికి మోక్షమెప్పుడో?

## సిబ్బంది కొరతతో అగ్ని ప్రమాదాలు ఎదుర్కోలేని వైనం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** శ్రీసిటీలో శాశ్వత అగ్నిమాపక కేంద్రానికి నోచుకోలేకపోతోంది. ప్రస్తుతం శ్రీసిటీ పరిధిలో దాదాపు 200 పరిశ్రమలు నడుస్తున్నాయి. ఈ పరిశ్రమలలో అనుకోకుండా అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటే వాటిని సమర్థవంతంగా ఎదుర్కొని ప్రాణ, ఆస్తి నష్టాలను నిర్మూలించడానికి సాధ్యం కాని పరిస్థితి ఏర్పడుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని 2017 జూలైలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలిక అగ్నిమాపక కేంద్రాన్ని మంజూరు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో అగ్నిమాపక ఉన్నతాధికారులు శ్రీసిటీ డేనియల్ కర్మాగారానికి పక్కనే తాత్కాలిక అగ్నిమాపక కేంద్రాన్ని ప్రారంభించారు. అయితే ఇందుకు సంబంధిత ఉత్తర్వులలో కూడా శ్రీసిటీ అగ్నిమాపక కేంద్రాన్ని డబుల్ యూనిట్గా పేర్కొంటూ ఒక్కో యూనిట్కు 15 మంది సిబ్బంది విధులు నిర్వహించేల ఉంది. తద్వారా డబుల్ యూనిట్ అగ్నిమాపక కేంద్రంలో 30మంది సిబ్బంది విధులు నిర్వహించేలా పోస్టులు మంజూరయ్యాయి. ఇందులో ఫైర్ మాన్లు 18 మంది ఎల్ఎఫ్లు 6 మంది, డ్రైవర్లు 6 మంది, ఎస్ఎఫ్ఓ ఒకరు ఉండాల్సి ఉన్నట్టు అగ్నిమాపక అధికారులు పేర్కొన్నారు. ఇటీవల చిన్న ఈటిపాకం పంచాయతీ పాలగుంట గ్రామానికి సమీపంలో ధర్మాకోల్ పరిశ్రమంలో అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు శ్రీసిటీ అగ్నిమాపక కేంద్రం నుంచి వాహనం వచ్చిన సిబ్బంది కొరత నేపథ్యంలో ప్రయోజనం లేకుండా పోయింది. ఏది ఏమైనా దీనిపై ఇప్పటికైనా అగ్నిమాపక ఉన్నతాధికారులు స్పందించి శ్రీసిటీలో తాత్కాలిక అగ్నిమాపక కేంద్రాన్ని శాశ్వతంగా మార్చడంతో పాటు సిబ్బంది పోస్ట భర్తీకి అవసరమైన చర్యలు తీసుకుని ఇక్కడ చోటు చేసుకుంటున్న అగ్ని ప్రమాదాలను ధీటుగా ఎదుర్కొని ఆస్తి, ప్రాణ నష్టాలను నివారించాలని స్థానికులు కోరుతున్నారు.



## ఇస్కాన్ పోటీలలో విద్యార్థినుల ప్రతిభ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా జిల్లా స్థాయిలో ఇస్కాన్ సంస్థ నిర్వహించిన పలు పోటీలలో శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పీజీ విద్యార్థినులు ప్రతిభతో బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థినులను ప్రిన్సిపల్ డాక్టర్ టి నారాయణమ్మ సోమవారం కళాశాలలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇస్కాన్ నిర్వహించిన భాగవతం, రామాయణం, భారతం వంటి పౌరాణిక అంశాలపై ఇంగ్లీషు, తెలుగు భాషలలో వ్యాసరచన, డిబేట్ పోటీలలో ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించడం కళాశాలకు గర్వకారణమన్నారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ సీ భువనేశ్వరి, డాక్టర్ మమత డాక్టర్ ధనలక్ష్మి, అధ్యాపకులు విద్యార్థినిలను అభినందించారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సెప్టెంబర్ 5వ తేదీ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీఈఓ కేవీఎస్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పది సంవత్సరాల సర్వీసు కలిగిన అర్హులైన ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు ఈనెల 24లోపు రెండు సెట్ల ప్రతిపాధనలతో ధరఖాస్తులను ఉప విద్యాశాఖాధికారులకు అందజేయాలని కోరారు.

## స్త్రీ ఔన్నత్యంపై వ్యాసరచన పోటీలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్:** న్యూస్: శ్రీపద్మావతి మహిళా వర్సిటీ తెలుగు అధ్యయన శాఖ ఆధ్వర్యంలో ఈనెల 21న నిర్వహించే డాక్టర్ మాలతి చందర్ రచనలు–స్త్రీ ఔన్నత్యం అనే అంశంపై వ్యాసరచన పోటీలు సోమవారం నిర్వహించారు. ఈ పోటీలలో విశ్వవిద్యాలయంలోని తెలుగు బయోసైన్స్ ఎడ్యుకేషన్, లా, బోటనీ ఫార్మసీ విద్యార్థినిలు పాల్గొన్నారు అని సంచాలకులు డాక్టర్ వై.సుభాషిణి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు టేబుల్ వితరణ



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** విజయపురం మండలం శ్రీహరి పురం ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు పూర్వవిద్యార్థి మాజీ సైనికులు కొండూరు గజేంద్రవర్మ సోమవారం ఆఫీస్ టేబుల్‌ను వితరణగా ప్రధానోపాధ్యాయులు వెంకమరాజుకు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు వెంకమరాజు మాట్లాడుతూ సైనికునిగా దేశానికీ సేవలు అందించి, చదువుకున్న పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యలు అయిన గజేంద్ర వర్మ విద్యార్థులకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో విద్యాకమిటి చైర్మన్ చిన్నపాపయ్య, విశ్రాంత ఏంఈవో జయదేవరాజు ఉపాధ్యాయులు సూరలక్ష్మి, సురేష్ గ్రామస్తులు ఎరుకలయ్య, సురేష్, చెంచురాజు, నరేష్, జయరామరాజు పాల్గొన్నారు.

## ఎల్‌పిఎంల సబ్ డివిజన్‌కు ప్రభుత్వం అనుమతి

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** జాయింట్ ఎల్‌పిఎంల సబ్ డివిజన్ చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరలా రైతులకు అవకాశం ఇచ్చిందని తహసీల్దార్ సీ.హెచ్ హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్బంగా వారు గ్రీవెన్స్ డే సందర్బంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఉన్న రైతులు జాయింట్ ఎల్.పి.ఎం ల సబ్ డివిజన్ కొరకు డిసెంబర్ 31 లోపల రూ.50లు రుసుము చెల్లించి స్థానిక సచివాలయలల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## సుబ్రహ్మణ్యం స్వామి దేవస్థానానికి గుడుగులు విరాళం



**ఏర్పేడు, మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం పాపా నాయుడు పేట గ్రామం శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానంనకు పాపానాయుడు పేట గ్రామ సర్పంచ్ ఎం.లలిత కరుణాకర్ స్వామి వారి కళ్యాణం సందర్భంగా రెండు గొడుగులు విరాళంగా ఇచ్చారు. వారికి దేవస్థానము తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## విద్యార్థుల ఉత్తమ హాజరుకు బహుమతులు పంపిణీ



**పుత్తూరు, మేజర్ న్యూస్:** నగరి మండలం నెత్తం కండ్రిగ ఉన్నత పాఠశాలలో జూలై నెలకు సంబంధించి ఉత్తమ హాజరు శాతాన్ని పొందిన విద్యార్థులకు హెచ్ జి ఫౌండేషన్ వారిచే సోమవారం బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. హెచ్ జి ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివా సులు ఆదినారాయణ మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రతినెల ఈ బహుమతులు అందిస్తామన్నారు అలాగే పాఠశాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తామన్నారు కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ ఎం పద్మజ ఎం పి ఎస్ హెచ్ ఎం శ్రీదేవి ఉపాధ్యాయులు నాదముని వి ఎల్ బాబు శైలజ అనిత సుమతి కే బాబు రామరాజు ఫ్లి ఈ టి ముని కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్‌కు పలు అర్జీలు



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ కార్యాలయంలోని వృద్ధాప్య పెన్షన్లకు పలు అర్జీలు వచ్చాయని ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం, తాసిల్దార్ కార్యాలయంలోని వచ్చిన అర్జీలను సంబంధించిన అధికారులకు పంపిస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి శ్రీనివాసులు, డిప్యూటీ తాసిల్దార్ రఫీ, వివిధ శాఖల సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ కి హృదయ పూర్వక అభినందనలు

**- బిజెపి నేత కోలా ఆనంద్**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీలో అంచలంచెలుగా ఎదిగి పార్టీ అభివృద్ధికీ సంస్థాగతంగా క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి సిపి రాధాకృష్ణన్ అహర్నిశలు కృషి చేశారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ లోను, విద్యార్థి సంఘం. పార్లమెంటు సభ్యులు గాను, క్రియాశీలక రాజకీయాలల్లో తనదైన శైలిలో చెరగని ముద్ర నమోదు చేసుకున్నారని కోలా ఆనంద్ స్పష్టం చేశారు. మంచి మిత్రులైన రాధాకృష్ణన్ ఓబీసీ నాయకుడిగా అలుపెరగని పోరాట పటిమ అలవర్చుకోని నిజమైన ప్రజా సేవకుడిగా అందరి మన్నలు పొంది వివిధ రాష్ట్రాల గవర్నర్‌గా పనిచేసి, ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నరుగా కొనసాగున్నారు. మొట్ట మొదటిసారి దక్షిణ భారతదేశం నుంచి ఓబీసీ నాయకుడిగా ఎన్డీయే కూటమి అభ్యర్థిగా భారత దేశానికి ఉప రాష్ట్రపతి పదవికీ ఏకగ్రీవంగా ఎన్నికై నందున సీపి రాధాకృష్ణన్ కి హృదయ పూర్వక అభినందనలు, శుభాకాంక్షలు రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా బీజేపీ నేతలు జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, బీడీ బాలాజీ, డా. నరేష్, మునికృష్ణయ్య, ప్రశాంతి రాజు, ప్రసాద్ చౌదరి, స్పోక్స్ పర్సన్ గోపాల్, జీవి అమర్నాథ్, పీకే గోపి అచ్చారి, పెద్దపాలెం రవి ఆచారి, అబ్బూరి పుల్లయ్య నాయుడు, గరికిపాటి రమేష్, వేదం కృష్ణయ్య, పూజారి ప్రేమ్ రెడ్డి, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, బాగీర్తి వెంకటేష్, ఆర్ హరీష్ రెడ్డి, టి. నరేష్ తదితరులు రాధాకృష్ణన్ కి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.



## ఎమ్మెల్యే గురజాలను కలిసిన చిత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతనంగా నియమించబడిన పాలకవర్గం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైయ్యాసి ఝాన్సీ రాణి, వైస్ చైర్మన్ పి.అనురాధ, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వారి గృహంలో ఎమ్మెల్యే ని కలిసి శాలువ, పుష్పగుచ్ఛాలు అందించారు. చిత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యవర్గంలో స్థానం కల్పించడంపై ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ చంద్రుడి ఔన్నత్యాన్ని ప్రపంచానికి తెలియజేసిన ఆదికవి మహర్షి వాల్మీకి

**- వాల్మీకి ఆలయం నిర్మాణానికి రూ.1 లక్ష విరాళం : ప్రేమవమ్‌కుమార్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** వెయ్యి ఏళ్ల చరిత్ర కలిగిన కంగుంది దుర్గం వద్ద కంగుంది కుప్పం సంస్థానాన్ని పరిపాలించిన వాల్మీకులకు గుర్తుగా మహర్షి వాల్మీకి దేవాలయం నిర్మాణంను సోమవారం కుప్పం నియోజకవర్గ వాల్మీకి సంక్షేమ సంఘం అధ్యక్షులు ప్రేమకుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక వాల్మీకుల ఆహ్వానం మేరకు... వాల్మీకి దేవాలయంను ఆయన సందర్శించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. తన వంతుగా దేవాలయం నిర్మాణంనకు లక్ష రూపాయలును అందరి సమక్షంలో ఆర్థిక సహాయాన్ని ప్రేమ్ కుమార్ అందజేసారు. ఆయన మాట్లాడుతూ శ్రీ రామ చంద్రుడి ఔన్నత్యాన్ని ప్రపంచానికి తెలియజేసిన ఆదికవి మహర్షి వాల్మీకి అని, చరిత్ర ను ఎవరు మరచిపోకూడదని, మహర్షి వాల్మీకి దేవాలయాల నిర్మాణంను ప్రోత్సహిస్తామని, నమ్మకానికి మారు పేరువాల్మీకులు అని, అన్ని వర్గాలతో వాల్మీకులు సోదరభావంతో వుంటూ, అన్ని విధాలా అభివృద్ధి చెందాలని, మంచి గుణ,గణాలు కలిగి వుండాలని తెలిపారు. రానున్న అక్టోబర్ 7న వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహిస్తామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గణేష్,అశ్వత్, వెంకటాచలం, రమేష్, యువరాజు, తెదేపా అధ్యక్షుడు షరీఫ్, శాంతిపురం మండల వాల్మీకి సంఘ అధ్యక్షులు సూరి, నియోజకవర్గ వర్కింగ్ కమిటీ కార్యదర్శి వెంకటస్వామి, విజయ్, బాలక్రిష్ణ,ప్రభాకర్ మొదలైన వారు పాల్గొన్నారు.

## మృత్యుంజయ స్వామికి విశేష పూజలు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్:** శ్రీ కాళహస్తీశ్వర ఆలయంలో



వెలసిన మృత్యుంజయ స్వామికి సోమవారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలోని స్వామివారి మూల విరాట్టుకు విభూతి, చందనం, తేనే, పన్నీరు తదితర సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం విశేష పూమాలికలతో అలంకరించి, హారతులు ఇచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

## శ్రీ కోదండ రామస్వామి దేవాలయ పునర్ నిర్మాణానికి పూజలు



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** రాళ్ళ బూదుగూరులోని పురాతన శ్రీ కోదండరామ స్వామి ఆలయ నిర్మాణానికి సోమవారం పూజా కార్యక్రమం నిర్వహించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం కుప్పం నియోజకవర్గంలోని పలు ముఖ్య దేవాలయాలను పూర్తి హంగులతో నిర్మిస్తామన్నారు. సోమవారం శ్రీ కోదండరామ స్వామి దేవాలయ నిర్మాణం కోసం వేద పండితులు దేవతా విగ్రహాలకు పూజాది కార్యక్ర మాలు నిర్వహించి దేవతా మూర్తులను కళాకర్షణ క్రతువులు ను నిర్వ హించారు. అనంతరం విగ్రహాలను గర్భగుడి నుంచి తొలగించి భద్రపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా. కంచర్ల శ్రీకాంత్ కు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ కోదండ రామస్వామి దేవాలయ నిర్మాణం కోసం 18 నెలల్లోపు ఆలయ నిర్మాణ కార్యక్రమం పూర్తిచేసే విధంగా ఆదేశించామని, కుప్పం ముద్దుబిడ్డ ప్రియతమ నేత నారా చంద్రబాబు నాయుడు ప్రజల కోరిక మేరకు ఇచ్చిన మాట ప్రకారం ప్రస్తుతం సుమారు 7.85 కోట్ల రూపాయలతో ఆలయా నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ ఉదయ్ కుమార్, జనార్దన్ రెడ్డి,ఆర్ ఎస్ మని, చంద్ర, రమేష్, నాగరాజు, హరినాథ్ రెడ్డి, జయరామి రెడ్డి, శ్రీనివాసులు, గిరిధర్, లోకేశ్, జయరాజు, కుమార్, క్లస్టర్ ఇన్చార్జిలు నాగరాజు, రాజేంద్ర, రెస్కో డైరెక్టర్ బసవరాజు, చలపతి, ఏఎంసి డైరెక్టర్ శ్యామలమ్మ, కుప్పం నియోజకవర్గం డెవలప్మెంట్ అథారిటీ మెంబర్ సుగుణమ్మ, వెంకటేశ్, పలువు యూనిట్ ఇన్చార్జిలు, కూటమి నేతలు నాయకులు కార్యకర్తలు, రాళ్ళబూదుగూరు జమీందారి వంశస్థులు, ఆలయ వంశపారం పర్య పూజారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## బిసిఎన్ విద్యాసంస్థల అధినేతకు ఘనంగా సన్మానం

**కుప్పం, మేజర్‌న్యూస్:** బిసిఎన్ విద్యాసంస్థల చైర్మన్ బి.సి నాగరాజ్ కుప్పం నియోజకవర్గాన్ని ఒక ప్రముఖ విద్యాకేంద్రంగా తీర్చి దిద్దడంలో భాగంగా అనేక విద్యాసంస్థలను కుప్పంలో స్థాపించడం జరిగింది. విద్యారంగంలో వారి 25 సంవత్సరాల నిరంతర కృషిని గుర్తిస్తూ వారి విశేష విద్యారంగ అభివృద్ధిని అభినందిస్తూ పారిస్ లోని థేమ్స్ విశ్వవిద్యాలయం తరపున ఛాన్సలర్ ఇర్విస్ టోరస్, డైరెక్టర్ జరాన్ మలూలిమ్‌లు ఆయనకు గౌరవ డాక్టరేట్ ఇటీవల అందజేశారు. ఈ సందర్భాన్ని పునస్కరించుకొని కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ, డిగ్రీ కాలేజీ బోధన, బోధనేతర సిబ్బంది తరపున ఆయనకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డా ఎస్. సుధాకర బాబు అధ్యక్షత వహించారు. కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ వైస్ చైర్మన్ డా .ఎన్ .సునీల్ రాజ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు అశీసులతో 2001 వ సంవత్సరంలో కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ ని స్థాపించి సుమారు 10వేల మందికి పైగా విద్యార్థులను ఉత్తమ ఇంజనీర్లుగా తీర్చిద్దిదడంతో పాటు వీరు దేశ విదేశాలలో ప్రముఖ కార్పొరేట్ సంస్థలలో స్థిరపడేవిదంగా చేసారని తెలిపారు. ఈ సందర్భంగా కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ, డిగ్రీ కాలేజీ బోధన, బోధనేతర సిబ్బంది గజమాలతో బి.సి.నాగరాజ్‌ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ .ఎస్.భాస్కరన్, కుప్పం డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ సుధారాణి, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఏఎస్ఎం కాంప్లెక్సులో దుకాణాలు సీజ్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** చిత్తూరులోని నగరపాలక సంస్థ ఏఎస్ఎం కాంప్లెక్సులో రెండు దుకాణాలకు నగరపాలక రెవెన్యూ అధికారులు సీల్ వేశారు. నగర పాలక సంస్థకు చెందిన పలు దుకాణాల్లో దీర్ఘకాలికంగా అద్దెబకాయిలు పెండింగ్ ఉన్న దుకాణాలకు సంబంధించి కమిషనర్ పి నరసింహ ప్రసాద్ ఆదేశాల మేరకు.. సహాయ కమిషనర్ ఎ. ప్రసాద్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు సోమవారం ఏఎస్ఎం కాంప్లెక్సులో తనిఖీలు చేపట్టారు. పలు దుకాణాలకు నోటీసులు ఇవ్వగా దీర్ఘకాలికంగా పెండింగ్ ఉన్న రెండు దుకాణాలను సిజ్ చేశారు. నగరంలోని నగరపాలక సంస్థకు చెందిన అద్దె దుకాణాల సంబంధించి అద్దె బకాయిలను పూర్తిస్థాయిలో చెల్లించాలని, పెండింగ్ ఉన్న వాటిని సీజ్ చేస్తామని రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆర్వో గోపాలకృష్ణ వర్మ, ఆర్ఐ అమరనాథ్ రెడ్డి, అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులను ఆదుకోవాలని నిరసన



**చిట్టమూరు మేజర్ న్యూస్:** మండలంలోని కొత్తగుంట సిఐటియు ఆటో యూనియన్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని సోమవారం నిరసన చేపట్టారు.తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్రీశక్తి పథకం అమలుతో ఆటో కార్మికుల బతుకులు చిత్రమయ్యాయని తమకు ప్రత్యామ్నాయం చూపాలని కోరుతూ ఆందోళన చేపట్టారు. అసంఘటిత రంగ కార్మికులైన ఆటోవాలాల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వనరుగా ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఉన్న కార్మికులను ఆదుకోవాలని, ప్రభుత్వం, పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుపోయి ఆటో కార్మికులకు సహాయం చేయాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గణపర్తి కిషోర్ నాయుడుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఆటో యూనియన్ నాయకులు పఠాన్ రసూల్ ఖాన్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు రాయితీ దాణా పంపిణీ

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** పశువుల మేత కొరకు 11 టన్నుల మొక్క జొన్న గడ్డి విత్తనాలు, 03 టన్నుల జొన్న గడ్డి విత్తనాలు, 75 శాతము రాయితీతో సరఫరాకు శాంతిపురం మండలంలో రైతు సేవా కేంద్రముల నందు, పశువైద్యశాల, శాంతిపురం నందు సిద్ధంగా ఉన్నవి. మొక్కజొన్న - 5 కేజీలు పాకెట్ రైతు వాటా ం.85శాతం ప్రభుత్వ రాయతీ 255 శాతం, జొన్న - 5 కేజీలు పాకెట్ రైతు వాటా 0.115శాతం ప్రభుత్వ రాయతీ ం.345శాతం ఒక్కొక్క రైతుకు గరిష్టముగా 20 కేజీల విత్తనాలు ఇవ్వబడును. విత్తనాలు కావాల్సిన పాడి రైతులు మీ దగ్గరలోని రైతు సేవకేంద్రాలలో, పశువైద్యశాల, శాంతిపురం నందు ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకము జరాక్స్ జతపరిచి తీసుకోవాల్సిందిగా తెలిపారు.

## పోలీస్ అధికారి గోపాల్ రాజుకు సన్మానం - శ్రీకాళహస్తి న్యాయవాదులు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి 12 వ అదనపు జిల్లా కోర్ట్ లైజనింగ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న గోపాల్ రాజు పోలీస్ శాఖ ఏఎస్ఐగా పదోన్నతిని పొందారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టు ఆవరణలో శ్రీకాళహస్తి ప్రముఖ సీనియర్ న్యాయవాది కుంట్ర పాకుం సురేంద్రబాబు ముదిరాజ్, న్యాయవాదులు పి, వెంకటాద్రి, కెవి రమణయ్య, భీమేశ్వరి, జనార్ధన్, కాకి చిన్న అంకయ్య, షణ్ముగం తదితరులు ఘనంగా సన్మానించారు.

## జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఇద్దరు ఎంపిక



**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఈనెల విశాఖపట్నం నందు రాష్ట్రస్థాయి ఫారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ క్రీడా పోటీలో 9 మంది పోటీ చేయగా జాతీయస్థాయికి ఇద్దరు క్రీడాకారులు ఎంపికయ్యారని ఫారా స్పోర్ట్స్ అసోసియేషన్ చిత్తూరు జిల్లా అధ్యక్షులు టి మోహన్ బాబు తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఏకే ఇర్ఫాన్ రన్నింగ్ హండ్రెడ్ మీటర్స్ లాంగ్ జంప్ లో నేషనల్ కి సెలెక్ట్ అయ్యాడని, ఆజ్వాన్ అహ్మద్ షాట్ పుట్ జావలిన్ త్రో ఈ క్రీడల్లో నేషనల్ కి సెలెక్ట్ అయ్యారని, త్వరలో నేషనల్ క్రీడల్లో పాల్గొంటారు.

## కాటిపేరిలో ఈగలకు పిచికారీ



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** కాటిపేరి గ్రామం నందు ఈగలు అధికంగా ఉండటంతో ప్రీమియం చిక్ ప్రైవేట్ కంపెనీ జి ఎం వెంకట్ రెడ్డి గారి నిధులతో టిడిపి నాయకుడు కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామం మొత్తము ఈగలు మందను పిచికారి చేయడం జరిగింది. కార్యక్రమం నందు టిడిపి సీనియర్ నాయకుడు భాస్కర్ నాయుడు, గంగాధర్ రెడ్డి ,వెంకట్ రెడ్డి, ప్రసాద్ ,పంచాయతీ సెక్రెటరీ అశ్విని మరియు సచివాలయ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించండి

**- నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ చెప్పారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో పీజీ ఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. నగరపాలక పరిధిలోని పలువురు తమ సమస్యలపై వినతిలో సమర్పించగా.. సదరు సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. అర్జీలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి సమస్యలు పరిష్కరించాలని, పరిష్కరించిన సమస్యలపై సకాలంలో నివేదికలు అందివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, ఎంహెచ్వో డా. లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఏసీపీ నాగేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తిరుమల రెండో ఘాట్ రోడ్డులో టీటీడీ ఈఓ ఆకస్మిక తనిఖీలు



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల రెండో ఘాట్ రోడ్డులో టీటీడీ ఈవో శ్యామలరావు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంజినీరింగ్ అధికారులకు ఘాట్ రోడ్డులో అవసరమైన చోట మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఘాట్ రోడ్డులో తగినంత సిబ్బందిని నియమించి పరిశుభ్రతను పెంచాలని ఆయన ఆరోగ్యశాఖ అధికారులను సూచించారు.ఈ తనిఖీల్లో ఇంజినీరింగ్, ఆరోగ్యశాఖ విభాగం అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు అరికట్టడానికి డ్రైవ్



**వాకాడు, మేజర్‌న్యూస్:** లైసెన్స్ లేని వాహనాల నుంచి ప్రమాదాలు అరికట్టడానికి గూడూరు బ్రేక్ ఇన్స్పెక్టర్లు ప్రభాకర్, శాంతి బృందంతో స్పెషల్ డ్రైవ్ నిర్వ హించారు. సోమవారం డిపో పరిధిలోని వాకాడు దుగరాజపట్నం రహదారిలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బ్రేక్ ఇన్స్పెక్టర్లు ప్రభాకర్, శాంతి లు మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ లో 15 లైసెన్స్ లేని వాహనాలను పట్టుకుని అపరాధం కింద 80 వేల రూపా యలు చలానాలు వేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా లైసెన్స్ లేని వాహనాలను నడపరాదని, బైక్ లో ఇద్దరు తప్ప ముగ్గురు ఎకరాదని, ఆటో బ్యాక్ వెనకాల ప్యాసింజర్లు కూర్చోవదని అన్నారు. ప్రమాదాలు చెప్పి రావని ప్రమాదవశాత్తు ప్రమాదాలు అనేకం చూస్తున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ట్రాక్టర్లు అగ్రికల్చర్ కింద తీసుకున్న వారు అందుకు సంబంధించి వాడుకోవాలని, కమర్షియల్‌గా రూట్ మీద వాడుకుంటే కేసులు నమోదు అవుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఓ సిబ్బంది ఉన్నారు.

## తెప్పపై విహరించిన వల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ఆడికృతి సందర్భంగా సుబ్రమణ్య స్వామి చింత తోపు గిరిజన కాలనీకి చెందిన వారు స్వామి అమ్మలకు మంగళ వాయిద్యాలు మధ్య స్వామివారికి వరస ఊరేగింపు తీసుకొచ్చారు. రాత్రి స్వామి అమ్మవార్లు సర్వాంగ సుందరంగా అలంకరించి వేద పండితులు మధ్య ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లను తెప్పలపై విహరించారు. భక్తులు కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు, ఆడికృతిక సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఉభయ దాతలను గ్రామస్తులను సంస్థానాదిసుల చెందిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వక కార్యదర్శి కృష్ణ నాయక్, మాజీ ఎంపీటీసీ సభ్యులు రవి యాదవ్, బిజెపి నాయకుడు రామ్ శెట్టి రాజశేఖర్, హేమంత్ రెడ్డి, రాధాకృష్ణ యాదవ్, వివిధ గ్రామానికి చెందిన భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.సీఐ హనుమంతప్ప గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



## మత్తు పదార్థాల వినియోగంతో అనర్థాలు: డ్రగ్ ఇన్‌స్పెక్టర్



**గూడూరు, మేజర్‌న్యూస్:** మత్తు పదార్థాల వినియోగంతో జీవితాం వ్యవర్థం అవుతుందని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం గూడూరులోని సిఆర్ రెడ్డి కళ్యాణ మండపంలో మత్తు పదార్థాల నివారణ తీసుకోవల్సిన జాగ్రత్తలపై మందుల దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్తు పదార్థాల కారణంగా జరిగే అనర్థాలతోపాటు క్రయ విక్రయాలపై దుకాణదారులు అవగామన కలిగి ఉండాలన్నారు. మత్తు కలిగించే పదార్థాల కొనుగోలు విక్రయంలో మందుల దుకాణాలు నిబంధనలు పాటించి రిజిష్టర్‌లో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలపై చట్ట పరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రెండవ పట్టణ ఎస్ఐ షాజహాన్, గూడూరు ప్రభుత్వ వైద్యశల వైద్యులు డాక్టర్ రమేష్ మత్తు పదార్థాల వినియోగం, విక్రయాలతో దుష్ప్రరిణామాలపై వివరించారు. యువత పెడ దోరణి వీడాలని సూచించారు. ఇంకా ఈ సమావేశంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ బాధ్యులు బత్తిన సుధాకర్, సుభాన్, కరిముల్లా దుకాణదారులు ఫార్మసిస్ట్‌లు పాల్గొన్నారు.

## లక్ష్మణ రాజు (పతిరాజు) ధర్మకర్తల మండలి సభ్యుడు కోసం దరఖాస్తు



**చౌడేపల్లిరూరల్, మేజర్ న్యూస్:** శక్తి క్షేత్రం బోయ కొండ గంగమ్మ దేవస్థానం ధర్మకర్తలి మండలి సభ్యుని కోసం నియోజకవర్గ తెలుగు దేశంపార్టీ నాయకుడు చౌడేపల్లి మండలం శెట్టి పేట పంచాయతీ ఎరగానీపల్లి చెందిన లక్ష్మణ రాజు (పతిరాజు) దరఖాస్తు చేశారు. పుంగనూరు నియోజకవర్గంలోని కూటమి నాయకులతోపాటు ఆయన దరఖాస్తు చేశారు. తొలుత అమ్మవారి సన్నిధానంలో దరఖాస్తు ఫారాలు ఉంచి అనంతరం ఈవో ఉప కమిషనర్ ఏకాంబరంకు ఆయన దరఖాస్తు ఫారాలను అందించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు తాను బోయకొండ ధర్మకర్తల మండలి సభ్యుని కోసం దరఖాస్తు చేశానన్నారు. తెలుగుదేశం ,బిజెపి, జనసేన పార్టీలకు చెందిన నాయకుల సమక్షంలో దరఖాస్తు ఫారాలు ఇవ్వడం సంతోషదాయకంగా ఉందన్నారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మాదిరాజు వెంకటరమణ రాజు, యువ నాయకులు మాదిరాజు ప్రదీప్ రాజు, కాటిపేరి కుమార్ రెడ్డి, గంగాధర,బోయకొండ శివప్ప, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కార్తీక్ సింగిల్ విండో చైర్మన్ హరి రాయల్, నాగరాజు రెడ్డి, బిజెపి మండలాధ్యక్షుడు మనోహర్ నాయకులు గందోడి ప్రవీణ్ కుమార్, పుంగనూరు నాయకులు మాధవరెడ్డి, సి వి రెడ్డి, గిరి, తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గృహప్రవేశ కార్యక్రమంలో మాధవ రెడ్డి




**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మంగళం పంచాయతీ మంగళం గ్రామానికి చెందిన సత్య గృహప్రవేశ కార్యక్రమంలో సోమవారం టిడిపి మండల అధ్యక్షుడు మాధవ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రోగ్రాం సెక్రటరీ చైతన్యరాయ్ క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర్ జనసేన పట్టణ ఉపాధ్యక్షుడు నంద ప్రసాద్ ,కృష్ణ బాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.



## తలకోన సిద్దేశ్వర స్వామివారి ఆలయ పునర్నిర్మాణ పనులకు భూమిపూజ

**టీటీడీ బోర్డు చైర్మన్ బి.ఆర్.నాయుడు, జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, చంద్రరి ఎమ్మెల్యే పులివర్తి నాని**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తలకోన శ్రీ సిద్ధేశ్వర స్వామి వారి ఆలయం పునర్నిర్మాణ పనులలో భాగంగా సోమవారం భూమి పూజ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ టిటిడిబోర్డు చైర్మన్ బి.ఆర్.నాయుడు, చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే పులివర్తి నాని తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ.. తిరుపతి జిల్లాలోని చంద్రగిరి నియోజకవర్గంలో ఎంతో ప్రసిద్ధి చెందిన తలకోన శ్రీ సిద్దేశ్వరస్వామి వారి ఆలయ పునర్నిర్మాణ పనులు టీటీడీ బోర్డు చైర్మన్ ఆధ్వర్యంలో చేసుకోవడం జరిగిందని అన్నారు. టీటీడీ నిధులతో ఆలయంతో పాటు పుష్కరిణి ని కూడా సుమారు రూ.19 కోట్లతో ఆలయాన్ని పునర్నిర్మాణం చేసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. వచ్చే మహాశివరాత్రి నాటికి పనులన్నీ పూర్తి అయ్యేలా కార్యచరణ చేసుకోవడం జరిగిందని తెలిపారు. పునర్నిర్మాణానికి సంబంధించిన నిధులన్నీ సమకూర్చిన టిటిడి చైర్మన్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. టీటీడీ బోర్డు చైర్మన్ మాట్లాడుతూ ఈ బ్రహ్మాండమైనటువంటి కార్యక్రమానికి విచ్చేసి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. తలకోన విశిష్టతను చాలా సార్లు విన్నానని ఈ రోజున ప్రత్యక్షంగా చూస్తూనాన్నని అన్నారు. ఈ ప్రదేశం చాలా చూడ చక్కని కొండ కోనలు కలిగి చూపరులను ఆకట్టుకునేలా ఉందని అన్నారు. ఇక్కడ ఉన్నటువంటి సిద్దేశ్వర స్వామి ఆలయం చాలా పురాతనమైనదని శిథిలావస్థలో ఉందని ఎమ్మెల్యే నాని టిటిడి దృష్టికి తీసుకువచ్చారని అతని విజ్ఞప్తి మేరకు ఈ అంశాన్ని టిటిడి బోర్డులో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకొని 18 నుండి 19 కోట్ల రూపాయలను ఖర్చుపెట్టి ఇక్కడ ఆలయాన్ని పునర్నిర్మించాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అందులో భాగంగా పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. ఆలయ పునర్నిర్మాణ పనులను మంచి కాంట్రాక్టర్లకి అప్పగించామని సంవత్సరం లోపు పనులు పూర్తి చేయాలని వారికి సూచించామని అన్నారు. ఈ ఆలయాన్ని నిర్మించుకొని అందరి మన్ననలను పొందాలని భక్తులు బాగా రావాలని ఈ ప్రాంతం కూడా బాగా అభివృద్ధి చెందాలని ఆ దేవదేవుని కోరు కుంటున్నానన్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడానని ఆయన వెంటనే సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే నానికి ఏ అవసరమైనా టీటీడీ సమకూర్చాలని ఆదేశించారన్నారు. వారి ఆదేశం మేరకు ఈ రోజున ఇలాంటి బ్రహ్మండ మైనటువంటి కార్యక్రమం జరుగుతున్నదని అందుకుకారణం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందించిన ప్రోత్సాహకం అన్నారు. ఈ ఆలయాన్ని త్వరగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోనికి తీసుకురావాలని అందుకు కావలసిన సహాయ సహకారాలు టీటీడీ తరపున అందిస్తామని తెలిపారు. ఈ ఆలయ నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నాని, కాంట్రాక్టర్ వారిని కోరుకుంటున్నాను అని అన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సిద్దేశ్వర స్వామి ఆలయం 15వ శతాబ్దం నాటిది అని ఈ గుడిలో గత పాలకులు ఎందరున్నా కూడా మారుమూల ప్రాంతం అయినందున అభివృద్ధి జరగలేదన్నారు. కొంతమంది దాతలు సహకారంతో గోపురాలు నిర్మించారని అయినా కూడా మండలానికి



చెందిన ప్రజలు ఇంకా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని 2018 ఎన్నికల సమయంలో విజ్ఞప్తి చేయగా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి చేస్తానని మాటిచ్చానని, అందులో భాగంగానే అధికారంలోకి వచ్చిన వెంటనే ఆలయాన్ని అభివృద్ధి చేయవలసినదిగా టీటీడీ వారి దృష్టికి తీసుకెళ్లామని వారు స్పందించి వెంటనే నేడు ఆలయ పునర్నిర్మాణ భూమి పూజ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. రానున్న మహాశివరాత్రి నాటికి ఆలయ పనులు అన్ని పూర్తి అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దేశ్వర స్వామి ఆలయ ఈఓ రవీంద్ర రాజు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై టీటీడీ ఈఓ సమీక్ష

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో ఈ ఏడాది వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2 వరకు జరుగనున్న నేపథ్యంలో టీటీడీ ఈవో శ్యామలారావు, అదనపు ఈఓ వెంకయ్యచౌదరి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ హర్షవర్ధన్ రాజులతో పాటు టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణలతో కలిసి సోమవారం సాయంత్రం అన్నమయ్య భవనంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 24న బ్రహ్మోత్సవాల తొలి రోజు పట్టు వస్త్రాల సమర్పణ. సెప్టెంబర్ 28న గరుడ సేవ, అక్టోబర్ 2న చక్రస్నానం.రద్దీ నిర్వహణకు రద్దీని ముందుగా అంచనా వేసి ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఈఓ ఆదేశం. అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వాహన రాకపోకలను అంచనా వేసేందుకు టెక్నాలజీ సాయం తీసుకోవాలని ఆదేశం. ఎక్కువమంది భక్తులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేలా చర్యలు చేపట్టాలని ఆదేశం. ఆలయంలో, గ్యాలరీల్లో, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో జిల్లా పోలీసు లతో సమన్వయంతో భద్రత, బందోబస్తు ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.. తిరుమలలో పార్కింగ్ స్థలాలను ఎంపిక చేసి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, ఆలయ కైంకర్యాలు, వాహన సేవలు, ఇంజినీరింగ్ పనులు, వసతి గృహాలు, కల్యాణకట్ట, అన్నప్రసాదం, పారిశుద్ధ్యం, గార్డెన్ విభాగం అలంకరణలు, శ్రీవారి సేవకుల సేవలు, మీడియా, సోషల్ మీడియాలో ప్రచారం, మే ఐ హెల్ప్ యూ సెంటర్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, టీటీడీ, ఏపీఎస్ఆర్టీసీ తరపున రవాణా సదుపాయాలు, పార్కింగ్ ఏర్పాట్లపై సమగ్రంగా చర్చ జరిగింది. ఈ సమావేశంలో టీటీడీ ఎఫ్ఏ అండ్ సీఏఓ బాలాజీ, సీఈ సత్యనారాయణ, ఏపీఎస్ ఆర్టీసీ ఆర్ఎం జగదీష్, టీటీడీ, పోలీసు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## పోలీస్ గ్రీవెన్స్ డేకి 72 ఫిర్యాదులు

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:**

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డేకి 72 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు నేరుగా స్వీకరించి వారి సమస్యలను అడిగి పరిష్కరించే దిశగా ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ సిబ్బంది సమస్యలు కూడా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జవాబు దారితనం కలిగి ఉండాలన్నారు. వికలాంగులు వృద్ధులు మహిళల ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్లలో అధికారులు స్పందించని పక్షంలో అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రవి మనోహర్ ఆచారి, శాంతి భద్రతల ఏఎస్పి నాగభూషణం, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ వెంకట నారాయణ, స్పెషల్ బ్రాంచ్ సిఐ సాదిక్ అలీ, సిఐలు చిన్న గోవిందు, శేఖర్‌బాబు, తిమ్మయ్య, శ్రీనివాస్, బాబి శ్రీరాములు, శేఖర్ రెడ్డిలు పాల్గొన్నారు.





విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116



## ఇస్కాన్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు ఇస్కాన్ ప్రచార కేంద్రం బలబద్ర గోపాల దాసు ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు పట్టణంలోని వనజా కృష్ణ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ భక్త బృందంచే కీర్తనలు, అభిషేకాలు, భజనలు చేయడం జరిగింది. అంతేకాకుండా నెల్లూరు ఇస్కాన్ నుండి సుఖదేవ స్వామి మహారాజ్, శ్రీల ప్రభువాదుల శిష్యులు ముఖ్యఅతిథిగా నైజీరియా నుండి వచ్చారు. వారిచ్చిన ఉపన్యాసాలు భక్తులు శ్రద్ధగా వినడం విశేషం. ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్ రాజా ప్రభు, వర్మ ప్రభు, శేషయ్య ప్రభువు, మయూరి శ్యామ్ యాదవ్, సురేంద్ర ప్రభు, నరేష్ బాబు, మాతాజీలు పాల్గొనడం జరిగింది.

## శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గిరిజనులు స్థితిగతులపై కేరళ సిపిఐ నాయకుల అధ్యయనం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గిరిజన కాలనీలలో యానాదులు స్థితిగతులు స్థితిగతులు, వారి జీవన విధానంపై కేరళ కామ్రేడ్స్ కుట్టిన్, శాంతోష్ లు అధ్యయనం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం కార్యదర్శి జనమాల గురవయ్య, ప్రజానాట్యం మండల జిల్లా అధ్యక్షురాలు చారుశీల, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న ముత్తయ్య మృతికి నివాళి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆర్టిఐ మండల పార్టీ జనరల్ కార్యదర్శి నవీన్ కుమార్ తండ్రి చిన్న ముత్తయ్య మృతి చెందడంతో నియోజకవర్గ వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ కోలారు ప్రకాష్ నివాళులర్పించారు. పెరుమాళ్ళపల్లి గ్రామానికి చెందిన చిన్న ముత్తయ్య మృతి చెందడంతో సోమవారం డాక్టర్ ప్రకాష్ ఆ గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మృతుని కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది అని ఆయన భరోసా ఇచ్చారు. నవీన్ కుటుంబ సభ్యులను మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, నియోజకవర్గ ఇన్చార్జ్ కృపా లక్ష్మి ఫోన్ లో పరామర్శించినట్లు ఆయన చెప్పారు

## ముస్లిం హక్కుల సాధనే లక్ష్యం ముస్లిం ఐక్య వేదిక

**గూడూరు, మేజర్‌న్యూస్ :** మైనారిటీల హక్కుల సాధనే ముస్లిమ్ ఐక్య వేదిక లక్ష్యమని ఆ వేదిక రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ ఖలీల్ అహ్మద్ అన్నారు. సోమవారం ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు పట్టణం లోని జామియా మసీదు ప్రాంగణంలో నియోజకవర్గ నాయకులతో సమావేశమయ్యారు. నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ముస్లిం ఐక్య వేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఆర్ఎస్కే జిలాని బాషా, సుబహన్ లీగల్ సెల్ సభ్యులుగా న్యాయవాది సర్దార్ గౌస్ ను ఎంపిక చేశారు. ఐక్య వేదికను బలోపేతం చేయడంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముస్లిం మైనారిటీల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర అధికార ప్రతినిధి షౌకత్, రాష్ట్ర సమన్వయకర్త ఎస్ఎం రషీద్, నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు జీలాని బాషా, సుబహాన్, వాకాడు మండల నాయకులు నూర్ ఎస్దాని, ఖాదర్ బాషా, అర్షద్, బాహుల్ తదితరులు పాల్గొన్నారు.







# కూటమిలో విద్యారంగానికి చీకటి రోజులు

**- రాష్ట్రంలో వ్యవస్థలను నిర్వీర్యం చేసేలా చీకటి జీ.ఓలు**
**- పరిపాలన చేతకాని మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి**
**- వినూత్న నిరసనలో వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి సంఘం నేతల విమర్శ**

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వంలో విద్యారంగానికి చీకటి రోజులు దాపురించాయని, అన్ని రకాల వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారని, అందులో భాగంగానే విద్యార్థి సంఘాలు విద్యాసంస్థలకు వెళితే ప్రభుత్వ వైఫల్యాలు బయటకు వస్తాయన్న భయంతో అనుమతి లేకుండా జీ.ఓలు తీసుకువచ్చారని ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన చీకటి జీవోలను రద్దు చేయాలంటూ సోమవారం ఎస్వీ యూనివర్శిటీ ప్రధాన ద్వారం వద్ద అంబేద్కర్ విగ్రహంకు నివాళులు అర్పించి కళ్లకు నల్లగుడ్డలు కట్టుకుని వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘాల అణచివేతపై తీసుకువచ్చిన జీఓను వెంటనే రద్దు చేయాలని, లేని పక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంతకు ముందు విద్యార్థి సంఘం నేతలు నారా లోకేష్ డౌన్.. డౌన్.. చీకటి జీ.ఓను వెంటనే రద్దు చేయాలి...విద్యార్థి సంఘాల హక్కులను.. కాపాడాలి.. రాజ్యాంగ పరిరక్షణ.. జరగాలి.. అంటూ పెద్ద ఎత్తున నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యార్థి సంఘాలను నిర్వీర్యం చేయడంతో పాటు ప్రభుత్వ తప్పిదాలపై ప్రశ్నించేందుకు అవకాశం లేకుండా తీసుకువచ్చిన జీ.ఓను ప్రతి ఒక్కరు వ్యతిరేఖించాలన్నారు. ఆ జీ.ఓ వల్ల విద్యార్థి సంఘాలు కంటే ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకునే పేద విద్యార్థులు ఎక్కువగా నష్టపోయే అవకాశముంటుందన్నారు. ప్రతిపక్షంలో తమ పోరాటాలకు విద్యార్థి సంఘాలను కలుపుకుని వెళ్లిన నారా లోకేష్ విద్యాశాఖకు మంత్రి అవగానే తన తప్పిదాలు బయటకు రాకుండా చేయడం కోసం విద్యార్థి సంఘాల కదలికలపై నిషేదాజ్ఞలు పెట్టడం దురదృష్టకరమన్నారు. విద్య రంగం పట్ల ఏ మాత్రం అవగాహనలేని నారా లోకేష్‌కు ఆ శాఖ అప్పగించడం వల్ల అనాలోచిత నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శించారు. విద్యార్థి సంఘాలపై నిషేదం విధించి చారిత్రక తప్పిదం చేసిన మంత్రి నారా లోకేష్ తక్షణం తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాడు-నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి పరచి పేద విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం చదువులను దగ్గర చేస్తే కూటమి ప్రభుత్వం రాజకీయ కక్షతో ఆ విధానాలను రద్దు చేసిందన్నారు. అంతేకాకుండా పాఠశాలల విలీనం పేరిట గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను లేకుండా చేయడం వల్ల పిల్లల చదువులకు వారి తల్లిదండ్రులు పడరాని పాట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మీషన్లు తగ్గించి నారాయణ విద్యాసంస్థలో అడ్మీషన్లు పెంచడానికి మంత్రి నారా లోకేష్ ఈ రకమైన విధానాలను అమలు చేస్తున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నాశనమవుతున్నాయని, అందులో విద్యా వ్యవస్థ కుప్పకూలిపోయిందన్నారు. పిల్లల చదువులు గాల్లో దీపంలా తయారై వారి భవిష్యత్తు అంధకారంలోకి చేరుతోందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదని, రెడ్ బుక్ రాజ్యాంగంను అమలు చేస్తూ నారా లోకేష్ తన అనాలోచిత నిర్ణయాలతో విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం వల్ల నాశనమవుతున్న విద్యార్థుల జీవితాలు పట్ల వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం నిరంతరం పోరాడుతుందని, తమపై ఎన్ని నిషేదాజ్ఞలు పెట్టినా వెనక్కు తగ్గే ప్రసక్తి లేదన్నారు. అంబేద్కర్ రాజ్యాంగానికి వ్యతిరేఖంగా విడుదల చేసిన జీ.ఓను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి వల్లం రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు ఓబుల్‌రెడ్డి, విద్యార్థి సంఘం నేతలు చెంగల్‌రెడ్డి, యశ్వంత్‌రెడ్డి, రఫి, ప్రదీప్, భానుప్రకాష్‌రెడ్డి, వినోద్, రాజేంద్ర, నరేష్, మునిరాజ, ప్రేమ్‌కుమార్, హరినాథ్, పార్థసారధి, యుగంధర్, సుధాకర్, ముని, ప్రభు, శేషరెడ్డి, వెంకట్ రమణ నాయక్, వీర నాగేంద్ర, హరిబాబు, నవీన్‌రెడ్డి, దినేష్‌కుమార్‌లు వున్నారు.



## ఆశా కార్యకర్తలు కరపత్రాలు విడుదల

**నగరి, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ కడపలో జరుగు మూడవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ నగరి ఆశా కార్యకర్తలు కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చందా మరి మాట్లాడుతూ భారతదేశంలో మాతా శిశు మరణాలు తగ్గించాలని ధ్యేయంతో కేంద్ర ఆరోగ్య మిషన్ లో భాగంగా ఆశా కార్యకర్తలు ఏర్పాటు చేశారు. దేశంలో గర్భిణీ స్త్రీలను గుర్తించడం వారు ఆరోగ్యం కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియ పరుస్తూ గ్రామాల్లో అంటూ రోగాలు రాకుండా నివారణ చర్యలు ప్రచారం చేయడం ప్రభుత్వ కార్యకలాపాలని క్షేత్రస్థాయిలో తీసు కొని పోయి అన్ని పనులను ఆశా కార్యకర్తలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. ఆగస్టు 30 31 వ తారీకు కడప లో జరుగు మూడవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చందామరై ,ఏ ఐ టి యు సి నగరి సీనియర్ నాయకులు వేలన్ యేసయ్య ముత్తు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఉషారాణి నాయకులు విజయలక్ష్మి వెంకటమ్మ అన్నపూర్ణ మాణిక్యమ్మ సెల్వి ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీహార్‌లో రాహుల్ గాంధీ యాత్రకు సంఘీభావం

**- కాంగ్రెస్ నేత డాక్టర్ బత్తయ్య నాయుడు**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** భారత కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ బీహార్ రాష్ట్రంలో ఓట్లు తొలగింపు పై అధికార యాత్రను ససారం బీహార్‌లో ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎస్. బత్తైయ్య నాయుడు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో రాహుల్ గాంధీ యాత్రకు సంఘీభావం తెలియజేశారు. బీజేపీ ప్రభుత్వం, సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ రెండు దోబూజులాడుతూ ఓటు చోరీ చేశారని, దానికి నిదర్శనాలు ఉన్నాయని, 2014లో ఎలక్షన్ కౌంటింగ్ అయిన వెంటనే పోయిల్లింగ్ అయిన ఓట్లకు కౌంటింగ్ అయిన ఓట్లకి, కౌంటింగ్ ఓట్లు ఎక్కువ ఉన్నాయని ఇంటర్నేషనల్ మీడియాలో రావడం జరిగింది. వెంటనే సెంటర్ ఎలక్షన్ కమిషన్ వాటిని ఆన్లైన్లో నుంచి తొలగించడం జరిగింది. అప్పట్లో కాంగ్రెస్ పార్టీ దీని గురించి ఢిల్లీలో చర్చలు జరిపారని అప్పటినుంచి దీని మీద చర్చలు జరుగుతూనే ఉన్నాయని, హర్యానా మహారాష్ట్ర ఎలక్షన్ లో ఈ విధంగా జరిగింది అని దానికి రుజువులు ఉన్నాయని ప్రజలలో కూడా అపోహాలు ఉన్నాయని తెలిపారు. రాహుల్ గాంధీ దీని మీద 2024లో జరిగిన ఎంపీ ఎన్నికలలో ఓట్లను స్టడీ చేయడం జరిగింది. ఈ యాత్ర బీహార్‌లో 16 రోజులు జరుగుతుందని, ఇండియా కూటమి నాయకులు అందరూ కూడా బలపరుస్తున్నారని ,ఈ యాత్రకు శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూడి .రవికుమార్, జనార్దన్ రెడ్డి, ఈర్ల.గోపి, నాగూర్ అయ్యా, సురేష్, మోహన్, బాలాజీ, వానమ్మ, బానమ్మ, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.



## కరాటే ఛాంపియన్‌షిప్‌లో సాయి విద్యానికేతన్ విద్యార్థులు

గూడూరు, మేజర్‌న్యూస్: సాయి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు ఆలిండియా కరాటే ఓపెన్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. ఆదివారం ఒంగోలులో జరిగిన ఈ ఛాంపియన్‌షిప్ లో పాఠశాలకు చెందిన నిండలి మోక్షిత్ అండర్ 12 విభాగంలో, గృశ్నేశ్వర్ అండర్ 14 విభాగంలో ద్వితీయ బహుమతిని పొందారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దయాకర్ విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. తమ పాఠశాలలో చదువు మాత్రమే కాకుండా అన్ని విషయాల్లో మా పాఠశాల విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ వారిని ఎల్లవేళలా ప్రోత్సహిస్తున్నటువంటి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థులు మున్ముందు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




## జాతీయ ఆర్చరీ పోటీలకు లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి




గూడూరు, మేజర్‌న్యూస్: తమిళనాడులో ఈనెల 11వ తేదీ నుండి 15వ తేదీ వరకు జరిగిన సౌత్ జోన్ ఆర్చరీ పోటీలలో లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి కె చరిత్ సిల్వర్ పతకం సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. సోమవారం దుయం పాఠశాల ఆవరణంలో రికర్వ్ రౌండ్ విభాగం లో 360 పాయింట్లకు 328 పాయింట్లు తో సిల్వర్ మెడల్ సాధించిన చరిత్‌ను అభినందించారు. పంజాబ్ రాష్ట్రం సంగూర్‌లో సెప్టెంబర్ 20వ తేదీ నుండి 25 వరకు జరుగు సిబియస్‌సి జాతీయ ఆర్చరీ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొన్నట్లు తెలిపారు. పతకం సాధించిన విద్యార్థితోపాటు కోచ్ టి శివ శంకర్ లను ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రభుత్వ భూములు పేదలకు పంచాలి

చిల్లకూరు, మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పేదలకు ప్రభుత్వ భూమి పంపిణీ చేయాలని ఆందోళన నిర్వహించారు. సోమవారం ఉదయం తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ ప్రభాకర్ మాట్లాడుతూ నక్కలవారిగా కండ్రిగలో ఉన్న ప్రభుత్వ మిగులు భూములను పేదలకు పంచాలని, పేదలకు ఎన్నికల హామీలైన ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, గృహ నిర్మాణానికి ఐదు లక్షల ఆర్థిక సాయం ఇవ్వాలని, పూర్తి అయిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేయాలని కోరారు. అనంతరం తాసిల్దార్ శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గూడూరు నియోజకవర్గ కార్యదర్శి జి శశికుమార్, చిల్లకూరు మండల కార్యదర్శి జి రమేష్, ఏఐవైఎఫ్ నాయకులు సునీల్, ఏఐటీయూసి నాయకులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## వేణుగోపాల్ స్వామి ఆలయానికి యజ్ఞోప దారం బహుకరణ



కార్వేటినగరం (మేజర్ న్యూస్): కార్వేటి నగరంలో వేసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆల యంలో స్వామివారికి యజ్ఞోప దారం వెండి బహుకరించారు కార్వేటినగరం చెందిన గోవిందరెడ్డి ,చంగమ్మ .భాస్కర్ స్వామివారికి బహుకరించారు అందజేశారు. ఈ కార్య క్రమంలో ఏఈఓ రవి ఆలయ అధికారి సురేష్ కుమార్, వారి కుటుంబ సభ్యులు ప్రధాన అర్చకులు గోపాలచారు శబరి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరణం గిరిబాబుకు తెలుగు తేజం పురస్కారం



కార్వేటి నగరం (మేజర్ న్యూస్): ఐ ఎస్ ఓ గుర్తింపు పొంది సాహిత్యంలో 36 ప్రపంచ రికార్డులు సాధించిన జాతీయ సాహిత్య, సాంస్కృతిక ,సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు గారి జన్మదినం సందర్భంగా తెలుగు భాషాభివృద్ధికి కృషి చేసే కవులకు, సాహితీవేత్తలకు ఇవ్వనున్న తెలుగు తేజం పురస్కార గ్రహీతలను శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ పూర్వ సభ్యులు అయిన డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ప్రకటించారు. ఇందులో చిత్తూరు జిల్లా కార్వేటి నగరానికి చెందిన ఉపాధ్యాయుడు , ప్రముఖ కవి మరియు రచయిత కరణం గిరిబాబు ఈ అవార్డుకు ఎంపికైనట్లుగా ఆహ్వానం పంపించారు. అదేవిధంగా చిత్తూరు జిల్లాకు చెందిన కరణం శివప్రసాద్, కరణం పురుషోత్తం, కరణం విమల, పోలూరు జగన్నాథం, కొత్తకోట్ల గణేష్, పళని కుమరేశన్, దాసరి మునెయ్య మరియు కోటగారం వెంకటేష్ తెలుగు తేజం అవార్డుకు ఎంపికైనట్లు శ్రీ శ్రీ కళావేదిక జాతీయ కమిటీ ప్రకటించింది. ఈనెల 31వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా నరసరావుపేటలో నిర్వహించనున్న తెలుగు సాహితీ సంబరాల్లో తెలుగు తేజం అవార్డులు ప్రదానం చేయనున్నారు.ఈ సందర్భంగా తమకు తెలుగుతేజం జాతీయ అవార్డు ప్రకటించిన శ్రీశ్రీ కళావేదిక సీఈవో డాక్టర్ కత్తిమండ ప్రతాప్ , జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం కృతజ్ఞతలు తెలియజేశారు.

## చమర్తికండ్రిగ గిరిజన కాలనీకి గుక్కెడు తాగునీళ్ళు ఇవ్వండి

- గ్రీవెన్స్ డేలో ఎంపీడీవో త్రివిక్రమరావుకు కాలనీవాసులు వినతి



సత్యవేడు, మేజర్ న్యూస్: తమ కాలనీకి గుక్కెడు తాగునీళ్లు ఇవ్వాలని సత్యవేడు మండలం పివిపురం పంచాయతీ చమర్తికండ్రిగ గిరిజన కాలనీవాసులు పలువురు విన్నవించారు.సోమవారం గ్రీవెన్స్ డేను పురస్కరించుకుని సిపిఎం మండల సెక్రటరీ రమేష్ ఆధ్వర్యంలో చమర్తికండ్రిగ,పేరడం గిరిజన కాలనీవాసులు పలు సమస్యలపై ఎంపిడీవో త్రివిక్రమరావు వినతి అందించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకుడు అరుణాచలం మాట్లాడుతూ చమర్తికండ్రిగ గిరిజన కాలనీలో 48 కుటుంబాలు నివసిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే పంచాయతీ పైప్లైన్ ధ్వంసం కావడంతో ప్రస్తుతం తాగునీటి సరఫరా ఆగిందన్నారు.గత రెండు నెలలుగా తాగునీటి కోసం గిరిజనులు నానా అవస్థలు పడుతున్నట్లు చెప్పారు.ఇప్పటికే దీనికి సంబంధించి అధికారులకు విన్నవించుకున్న ఫలితం లేకపో యిందన్నారు.కాలనీకి తాగునీటి సరఫరా లేకపోవడంతో కలుషితమైన నీటిని తాగాల్సి వస్తుంది అన్నారు. అందువల్ల దెబ్బతిన్న పైపులైను బాగు చేయించి సక్రమంగా తాగునీటి సరఫరా అయ్యేలా చూడాలన్నారు. అలాగే సర్వే నంబరు 43/20 లో 0-12 సెంట్లు భూమిలో చాకలి కులస్తులు కొందరు తరతరాలుగా తమ కుల దేవత మునీశ్వర స్వామికి పూజలు నిర్వహిస్తున్నారు అన్నారు.అయితే భూమిని ఇక్కడ భూస్వామి ఒకరు ఆక్రమించుకొని ఆన్లైన్లో నమోదు చేయించుకున్నట్టు ఆరోపించారు. దీనిపై విచారించి చాకలి కులదేవత మునీశ్వర స్వామికి పూజలు నిర్వహించుకునే ఆక్రమించుకున్న భూమిని అధికారులు స్వాధీనం పరుచుకొని వారికి అప్పగించాలన్నారు. పేరడం గిరిజన కాలనీకి సమీపంలో పోతున్న వరవ కాలువ పిచ్చి మొక్కలతో నిండిపోయి అపరిశుభ్రంగా మారిందన్నారు.ఉపాధి హామీ పథకంలో ఈ కాలువ పనులు చేపట్టి పూడిక తీయించాలని కోరారు.కాలువలో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోవడంతో దోమలు బెడద కూడా అధికమైందన్నారు. అందువల్ల ఉపాధి హామీ పథకంలో వరవ కాలువ పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మురళి, కృష్ణయ్య, వెంకటేశులు,రత్నయ్య,సుశీలమ్మరోస్లిన్, కొల్లాపురి,లక్ష్మి పాల్గొన్నారు.

## కూటమి నాయకులు ఇచ్చిన హామీలను అమలు చేయాలి - సిపిఐ

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కూటమి నాయకులు ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిపిఐ ఏరియా కార్యదర్శి జె గురవయ్య ఆధ్వర్యంలో రెవెన్యూ ఆఫీసుల వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాలు కేంద్రాలు వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరుపేదలకు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎం శివకుమార్ రొద్ద గోపి, ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ జనాభా పెరుగుదల కారణంగా ఇంటి స్థలాలు లేక ఒక ఇంటిలో మూడు కుటుంబాలు వారి జీవనం గడుపుతున్నారని, ఈశ్వరయ్య కాలనీ భగత్ సింగ్ కాలనీ తొండమనాడు అమ్మపాలెం, తొట్టంబేడు మండలం ఈదులగుంట, ఎల్ఐసి కాలనీ, కాశీ క్వారీ, బీడీ కాలనీ తదితర గ్రామాలలో ఇంటి స్థలాలు లేక అద్దె గృహాలలో నివసిస్తున్నారని, ఎల్ఐసి కట్టమీద గత 30 సంవత్సరాలుగా నిర్మించుకొని పట్టాలు కోసం సంబంధిత కార్యాలయాలు వద్ద కాళ్లు అరిగేల తిరుగుతున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాలలో రెండు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. నిరుపేదల సమస్యలను పరిష్కరించకపోతే ఉధృత పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం శ్రీకాళహస్తి ఎమ్మార్వో జనార్దన్ రాజు, తొట్టంబేడు ఎమ్మార్వో భారతి లకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కత్తి ధర్మయ్య, రాజయ్య, వినాయక, ముని, మునెమ్మ, సుబ్బమ్మ, గంగమ్మ, ధనమ్మ అమరావతి, మల్లేశ్వరి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఓట్లు దొంగలించి అధికారం దక్కించుకున్న వారికి పాలించే హక్కు లేదు

- ఏఐసీసీ పిలుపుతో నగరంలో కాంగ్రెస్ నేతల కొవ్వొత్తుల ర్యాలీ

తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్: దేశంలో దొంగ ఓట్లతో బిజెపి అధికారంలోకి వస్తోందని దీనికి భారత ఎన్నికల సంఘం సహకరిస్తోందని కాంగ్రెస్ పార్టీ లోకసభ ప్రతిపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేసిన నేపథ్యంలో ఏఐసీసీ పిలుపుమేరకు తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు ఆధ్వర్యంలో ఓట్ చోర్ – గద్దే ఛోడ్ నినాదాలతో నగరంలో ఆ పార్టీ నేతలు సోమవారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పంచముఖ ఆంజనేయ స్వామి గుడి వద్ద నుంచి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తులు చేత పట్టుకుని ర్యాలీ నిర్వహించి ఎన్నికల కమిషన్, కేంద్ర ప్రభుత్వ తీరుపై తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తిరుపతి డిసిసి అధ్యక్షులు బాల గురవం బాబు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి రావడానికి ఓట్లను దొంగిలిస్తోందని మండిపడ్డారు. త్వరలో బీహార్ లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నయని ఇక్కడ ఇక్కడ జరిగిన ఓట్లు చోరీ గురించి రాహుల్ గాంధీ ప్రశ్నిస్తే బీజేపీ నేతలకు నిద్ర కరువైందని ఎద్దేవా చేసారు. కానీ బీహార్ లో కూడా బిజెపి విజయం సాధిస్తుందని ఆ పార్టీ నాయకులు అప్పుడే సంబరాలు చేసుకునే పరిస్థితి కనిపిస్తోంది అన్నారు. ఇందుకు కారణం ఇక్కడ ప్రజలు ఓట్లు వేసే పరిస్థితి లేదని ముందుగానే మోడీ ఓట్లు సిద్ధంగా ఉన్నాయని ఆరోపించారు. ఈ సందర్భంగా తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమానికి దేశాభివృద్ధికి పాటుపడకుండా, ప్రజల మన్ననలు, మద్దతు లేకుండా అధికారంలోకి రావడానికి అడ్డదారులు తొక్కడం దారుణం అన్నారు. ఇందుకోసం ఎన్నికల కమిషన్ను తన జేబు సంస్థగా మార్చుకుని బిజెపి అప్రజాస్వామిక విధానాలకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు. దేశంలోని మేధావులు, విద్యార్థులు, యువకులు, మహిళలు, ప్రజాతంత్ర వాదులు ఆలోచించి బిజెపికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈనెల 17 నుంచి సెప్టెంబర్ 1వ తేదీ వరకు రాహుల్ గాంధీ చేపట్టిన ఓటర్ అధికార్ యాత్రకు మద్దతు ఇవ్వాలన్నారు. పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ కేంద్ర సంస్థలను తన జేబు సంస్థలుగా మార్చుకొని మోడీ ప్రభుత్వం దేశంలో ప్రజాస్వామిక చర్యలకు ఒడిగడుతుందని ఆరోపించారు. ఈడి, సిబిఐ, ఎన్ఐఏ, నిఘాసంస్థలను ప్రతిపక్ష పార్టీ నేతలపై ప్రయోగించి ప్రజల్లో వాటి నిజాయితీపై అనుమానాలు రేకెత్తించేలా వ్యవహరిస్తున్నారు. కేంద్రంలో బిజెపి వరుసగా విజయాలు సాధిస్తున్న వెనుక ప్రజల్లో అనేక అనుమానాలు రేకెత్తున్నాయని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో బీజేపీ వరుస విజయాల వెనుక ప్రతిపక్ష పార్టీల అపజయాలకు ఎలక్షన్ కమిషన్ సంపూర్ణ సహకారం ఉందన్న ఆరోపణల్లో నిజాలు నిగ్గు తేలాల్సి ఉందని చెప్పారు. ఎలక్షన్ కమిషన్ ప్రక్షాళనకు ప్రజా చైతన్యం కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ బీసీ సెల్ కన్వీనర్ కంభంపాటి మురళీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిత్తూరు శివశంకర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు స్వరూప్ నాయక్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గొడుగు చింతల గోపి, ప్రధాన కార్యదర్శులు పాలమండల శివకుమార్, కృష్ణమూర్తి, గోపీచంద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ తవన్ కళ్యాణ్, ఎస్టీ విభాగం ధనంజయ్, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త ఐరాల లోకేష్, కేకేసి జిల్లా అధ్యక్షుడు దాసరి చిరంజీవి, మైనారిటీ విభాగం తిరుపతి నగర అధ్యక్షుడు సలాముల్లా తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యం

- ఈనెల 29న ప్రతిష్టాత్మకంగా నేషనల్ స్పోర్ట్స్ డే పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సీఎం చేతుల మీదుగా పతకాలు
- పాఠశాలలో క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీఠ
- జోనల్ స్థాయి పోటీల ప్రారంభోత్సవంలో శాప్ ఛైర్మన్ రవినాయుడు




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్** గత ప్రభుత్వంలో క్రీడాకారులకు ప్రాధాన్యత లేకుండా చేశారని, అందుకు భిన్నంగా నేడు కూటమి ప్రభుత్వం క్రీడలు క్రీడాకారుల పట్ల అధిక ప్రాధాన్యత ఇస్తూ వారికి అండగా నిలుస్తున్నామని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు అన్నారు. ఈనెల 29న జరగనున్న నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా ఎస్వీ యూనివర్సిటీలోని తారకరామా స్టేడియంలో జోనల్ స్థాయి క్రీడా పోటీలను శాప్ ఛైర్మన్ రవినాయుడు ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. యాదవ్ కార్పొరేషన్ ఛైర్మన్ నర్సింహ యాదవ్, ఏపీజీబీసీ ఛైర్మన్ సుగుణమ్మ, నగర డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎనిమిది జిల్లాల నుంచి పదిహేడు వందల మంది క్రీడాకారులు పాల్గొన్నారు. శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ ఈనెల 29న నేషనల్ స్పోర్ట్స్ డే ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామ న్నారు. దానిలో భాగంగానే జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయి పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఈనెల 29న నిర్వహించే స్పోర్ట్స్ డే వేడుకలో సీఎం చంద్రబాబు చేతులు మీదుగా నగదు ప్రోత్సాహకా లు, పతకాలు అందజేస్తామన్నారు. రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అందుకు నిదర్శనంగానే రాష్ట్రంలోని ప్రతీ పాఠశాలలో స్పోర్ట్స్ పరికరాలు కొనుగోలు చేసేందుకు రూ.30వేలు నిధులను కేటాయిస్తున్నారని.. క్రీడాభివృద్ధికి విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి విశేషమైనదని తెలిపారు. అనంతరం శాప్ డైరెక్టర్ రజనీ మాట్లా డుతూ క్రీడాకారులకు అత్యుత్తమ క్రీడా సదుపా యాలను కల్పించేందుకు శాప్ కృషి చేస్తుందని, క్రీడాకారులు కూడా పతకాలు సాధించే దిశగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా యూనివర్సి టీ ఎస్ఐ కృష్ణయ్య డ్రగ్స్ నిర్మూలనపై క్రీడాకారు లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీఎస్డీఓలు శశిధర్,నర్సింహ యాదవ్, సుగుణమ్మ, ఆర్.సి.మునికృష్ణ, బాలాజీ, ఉదయ్, రాజు, జగన్, పాల్గొన్నారు.

# గుంతలు పూడ్చండి సారూ..

- ప్రమాదాలకు నిలియంగా రహదారులు... పట్టించుకోని ఆర్అండ్‌బి అధికారులు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** వర్షాలు పడుతుండటంతో ప్రమాదాలకు నిలయంగా ఆర్ అండ్ బి రహదారులు మారాయి. పరమాల నుంచి అనుప్పల్లి వరకు ఉన్న ప్రధాన రహదారిపై పెద్దపెద్ద గుంతలు ఉండడంతో వర్షపు నీరు చేరి చెరువులు తలపిస్తున్నాయి. ద్విచక్ర వాహనదారులకు రోడ్డుపై నీటిలో గుంతలు కనిపించక ప్రమాదాల బారినపడి ఆసుపత్రుల పాలు అవుతున్నారు. టీటీ కండ్రిగ సమీపంలో ఉన్నా గుంతలలో సోమవారం సాయంత్రం ద్రూచక్ర వాహనం బోల్తా కొట్టి ఇరువురికి గాయాలయ్యాయి. ఇకనైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి రోడ్డుపై గుంతలు పూడ్చాలని, రోడ్డుకు ఇరువైపుల ఉన్న ముళ్లపదలను తొలగించమని పలువురు కోరుతున్నారు.

## ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాద్ రావుకు మంత్రి పదవి ఇవ్వాలి

### దళిత ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొమ్మిట్ట ధనంజయరావు



**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గు మళ్ళ ప్రసాద్ రావుకి కేంద్ర మంత్రి పదవి ఇవ్వాలని దళిత ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొమ్మిట్ట ధనుంజయరావు కోరారు. ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు రైల్వే కమిటీలో సభ్యులుగా ఉన్నారని ఆయన కృషి ఫలితంగా చిత్తూరు రైల్వే స్టేషన్ ఆధునికరణ పనులు వేగవంతంగా జరుగుతుందన్నారు. అదేవిధంగా రైల్వే డబుల్ లైన్ నిర్మాణ పనులు జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా చిత్తూరు పార్లమెంటు పరిధిలో జాతీయ రహదారులు నిర్మాణంలో కీలక పాత్ర పోషించి వేగవంతంగా పనులు జరిగేలా కేంద్ర మంత్రులను కలిసి చర్యలు తీసుకున్నారన్నారు. అలాగే డాక్టర్ బి ఆర్అంబేద్కర్ ఆశయ సాధనలో ఎస్సీ ఎస్టీ, మైనార్టీ వర్గాలకు ప్రాధాన్య తీస్తూ ముందుకు సాగుతున్న ఎంపీ వారికి కేంద్ర మంత్రి పదవి ఇస్తే ఆ పదవికి వన్నెతెచ్చేలా దగ్గుమళ్ళ ప్రసాద్ రావు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆధ్వర్యంలో అభివృద్ధికి దిశగా పనిచేస్తారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు మంత్రి పదవి ఇవ్వాలని ఆకాంక్షించారు.

## అన్నదాత సుఖీభవ కోసం ప్రత్యేక డ్రైవ్

**గుడిపాల, మేజర్ న్యూస్** అన్నదాత సుఖీభవ లబ్ధిపొందని రైతుల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు గుడిపాల తహసిల్దార్ శ్రీనివాసులు అన్నారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో విలేఖరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మండలంలో సుమారు 610 మంది రైతుల సంబంధించి వివిధ సమస్యలు పరిశీలనలో ఉందన్నారు. అన్నదాత సుఖీభవ కోసం ప్రత్యేకంగా మంగళవారం, బుధవారం రెండు రోజులపాటు ప్రత్యేక క్యాంపును గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా గ్రామ పరిధిలో వీఆర్వో, విలేజ్ సర్వేర్లు ఒక టీం గా అందుబాటులో ఉంటారన్నారు.ఒక వేళ రైతు మరణించినట్లయితే కుటుంబ సభ్యుల సమ్మతితో ఆ కుటుంబ సభ్యులకు లబ్ది చేకూర్చే విధంగా చేస్తామన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని లబ్ది పొందవలసిందిగా ఆయన కోరారు. మండలంలో 13 రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే జరిగిందని అందుకు సంబంధించి 4551 పట్టాదారు పుస్తకాలు కార్యాలయం వచ్చాయన్నారు త్వరలోనే పంపిణీ చేస్తామని తెలిపారు. మండలంలో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి ప్రజలు తీసుకొస్తే ఆ సమస్యను పరిష్కరించెందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో డిటి వెంకటరమణ, రీ సర్వే డిటి రూపా దేవి, వీఆర్వో బాబు ,జూనియర్ అసిస్టెంట్ లు ప్రసాద్, దుర్గాప్రసాద్, కంప్యూటర్ ఆపరేటర్ చరణ్ పాల్గొన్నారు.



# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 30 వినతులు

## కమిషనర్ ఎన్.మౌర్య





**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమ వారం నిర్వహించిన డయల్ యువర్ కమిష నర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 30 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 13 మంది తమ సమస్యలు తెలుపగా, 17 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. కాగా కార్పొరేటర్లు నరసింహ ఆచారి, నరేంద్ర, అనిల్ లు తమ వార్డుల్లో సమస్యలను పరిష్కరించాలని కోరారు. గిరిపురం లో డ్రైనేజీ కాలువ నీరు ఇంట్లోకి వస్తున్నాయని, చిన్న బజారు వీధిలో సీసీ రోడ్లు వేయాలని, నిమ్మకాయల వీధి, టి.కే.స్ట్రీట్ నందు డ్రైనేజీ సమస్య పరిష్కరించా లని, వికలాంగ పెన్షన్ కు దరఖాస్తు చేస్తే సదరన్ సర్టిఫికెట్ లో తక్కువ శాతం వికలత్వం ఉంది అర్హులు కారంటున్నారని, వితంతు పింఛను ఇప్పించాలని, మా స్థలాలను వేరే వ్యక్తి ఆక్రమించారు పరిశీలించి న్యాయం చేయాలని, కె. కె.ఆర్ అవుట్ నందు త్రాగునీటిలో మురుగునీరు కలుస్తున్నాయి పరిష్కరించాలని, యశోధనగర్ నందు వర్షపునీరు సాగిపోతున్నాయి పరిష్కరించాలని, కపిలతీర్థం కూడలి నుండి అలిపిరి వెళ్ళే మార్గంలో గుంతలు ఎక్కువగా ఉన్నాయని, తల్లికి వందనం జమ కాలేదని ఆన్లైన్ లో ఇచ్చినట్లు చూపుతోంది పరిశీలించాలని, తిమ్మినాయుడు పాలెం లో కొత్త రోడ్లు వేయాలని, సత్యనారాయణపురం, జీవకోన ప్రాంతాల్లో టిఫిన్ దుకాణాలలో ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్నారు అరికట్టాలని కోరారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, ఏసిపి మూర్తి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డి.ఈ.లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# సుబ్రమణ్యస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా..

## ప్రభుత్వం విప్ డాక్టర్ వి.ఎం.థామస్



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు మరియు రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ అన్నారు. సోమవారం రాత్రి ఆలయంలో చేరుకున్నారు. ఆలయ కార్యనిర్వాహక అధికారి కృష్ణ నాయక్ కూటమి నాయకులు పూర్ణకుం భంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. గోపురం ముందు రేకుల షెడ్డు మరుగుదొడ్లు నిర్మాణం, ఆలయానికి వచ్చే రోడ్డు వెడల్పు చేయడానికి, అదేవిధంగా భక్తులు సమర్పించే తలనీలాలు సంబంధించి రేకుల షెడ్డు మరియు మరుగుదొడ్లు మహిళలకు గదులు ఏర్పాటు చేయడానికి దాతలు మరియు గ్రామంలో స్థిరపడి ఉన్నత స్థాయిలో ఉన్న వారితో సమావేశం ఏర్పాటు చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని గ్రామస్తులను కోరారు. ఎండోమెంట్ నుంచి కొంత నిధులతో అభివృద్ధి చేస్తామన్నారు. చిన్నతనంలో ఈ కొండపైనే విద్యాభ్యాసం చేశానని ఈ పవిత్రమైన స్థలమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్, మాజీ అధ్యక్షులు రవి యాదవ్, రాజశేఖర్, సింగిల్ విండో అధ్యక్షులు మాదిరాజు జనార్దన్ రాజు, మాజీ డి ఎల్ డి హెచ్ ఛైర్మన్ అక్కల తిరుమల నాద్, రాధాకృష్ణ యాదవ్, కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు అన్నామలై, రమేష్, హేమంత్ రెడ్డి, శోభన్ బాబు, గోవింద్ స్వామి, రాఘవ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు, కార్యనిర్వా కార్యదర్శి కృష్ణ నాయక్,సీఐ హనుమంతప్ప, ఏ ఎస్సైగోవింద్ స్వామి భక్తులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన వైసీపీ నాయకులు



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** ఈరోజు మాజీ మంత్రి ప్రస్తుత పుంగనూరు శాసనసభ్యులు నాకు ఆంధ్ర రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు మర్యాదపూర్వకంగా స్థానిక పెద్దాయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నియామకానికి కృషిచేసిన పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి మా గురువు, యువ నాయకులు రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా, తంబళ్లపల్లె శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డికి అందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో చౌడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు జి.నాగభూషణ్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఆర్ సుధాకర్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్, మాజీ మండల ఉపాధ్యక్షులు రవిచంద్ర రెడ్డి పాల్గొన్నారు.

## ఎస్వీయులో చిరుత పులి పట్టివేత



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** గత మూడు వారాలుగా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్వియు) పరిసరాలు, వేదిక్ యూనివర్సిటీ, అలిపిరి-జూ పార్కు రోడ్ ప్రాంతాల్లో చిరుత సంచారం కనిపించిందన్న సమాచారం నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు నాలుగు ఉచ్చుపంజరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తిరుపతి సర్కిల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్(ఎఫ్ఆర్ఓ) బి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ ఆదివారం రాత్రి సుమారు 11-30 గంటల సమయంలో ఆ పంజరాల్లో ఒకదానిలో మగచిరుత విజయవంతంగా పట్టు బడిందన్నారు. ప్రజల భద్రతను కాపాడడం, మనిషి, వన్యప్రాణి ఘర్షణను తగ్గించడం లక్ష్యంగా ఈ చర్య చేపట్టినట్లు ఆయన తెలిపారు. జాతీయపులి సంరక్షణాధికారుల మండలి (ఎన్‌టిసిఏ) నిర్దేశించిన ప్రమాణిత విధానాలు (ఎస్ఓపిఎస్) ప్రకారం, అటవీశాఖ అనుమతులు పొందిన అనంతరం, ఈ చిరుతను మానవ నివాసాల నుండి చాలా దూరంగా ఉన్న లోతట్టు అటవీ ప్రాంతంలో వదిలి వేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఎటువంటి భయం చెందాల్సిన అవసరం లేదని, పరిస్థితిని అటవీశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని ఎఫ్ఆర్ఓ సుదర్శన్ రెడ్డి తెలిపారు.

### వికలాంగుడికి సొంత నిధుల నుంచి

## లక్ష చెక్ పంపిణీ చేసిన కలెక్టర్



**చిత్తూరు కలెక్టరేట్/యాదమరి, మేజర్‌న్యూస్:** యాదమరి మండలానికి చెందిన, ముస్లిం వాడ గ్రామం 14 కండ్రిగలో నివసించి ఎస్ మునిరా వైఫ్ అఫ్ ఇంతియాజ్ బేగం, గత ఎనిమిది నెలల ముందు రాయి పనికి వెళ్లినప్పుడు బ్లాస్టింగ్ జరిగి ప్రమాదంలో రెండుకళ్ళు, కుడిచేయి మణికట్టు వరకు తెగిపోయిన కారణంగా ఇతను పుట్టుకతో మూగవాడు. సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఆర్థిక సహాయం కొరకు జిల్లా కలెక్టర్ వినతుల అందించారు. కలెక్టర్ చలించి మానవ దృక్పథంతో సోమవారం సాయంత్రం సమయంలో జిల్లా జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ సొంత నిధులతో ఒక లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన దివ్యాంగులకు పెన్షన్ కల్పించాలి

### జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కొణతం చంద్రశేఖర్



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అర్హత కలిగిన దివ్యాంగులకు పెన్షన్ కల్పించాలని సోమవారం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కొణతం చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మురళి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను కలెక్టర్ ఛాంబర్ నందు కలిశారు. జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కొణతం చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మురళి కలెక్టర్‌తో మాట్లాడుతూ 15,000రూ పింఛను దారులను వారి ఇంటి వద్దనే మరల రీఅసెస్మెంట్ చేయాలని, మిగిలిన వారిని యదావిధిగా రీ అసెస్మెంట్ చేయాలని, ఆగిపోయిన పింఛన్లకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని కలెక్టర్‌ని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. ధర్నా కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కొణతం చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మురళి నాయకులు సుమతి, లీలాపతి నాయుడు, మురళి గౌడ్, ఏకాంబరం, సుబ్రమణ్యం, మోహన్, చిరంజీవి, సుబ్బమ్మ, ప్రశాంతి, చెంచులక్ష్మి, కవిత, రమేష్, కాంచన, మాధవి, 400 మందికి పైగా వికలాంగులు పాల్గొన్నారు.

## అర్హులైన వికలాంగులకు పెన్షన్ అందేలా చర్యలు చేపట్టండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** అర్హులైన వికలాంగులకు పెన్షన్ అందేలా చూడాలని మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు, మెడికల్ అధికారులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరం నందు ఆరోగ్య పెన్షన్ కేటగిరీ కింద వికలాంగులకు ఫంక్షన్ వెరిఫికేషన్ మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు, మెడికల్ అధికారులతో పెన్షన్ పునరుద్ధరణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సదరన్ సర్టిఫికెట్ రాకపోవడంతో పెన్షన్ నిలిపివేయడం అందుకు గల కారణాలను జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆరా తీశారు. ఆరోగ్య పెన్షన్ కేటగిరీ కింద వికలాంగులకు పెన్షన్ మరియు వికలాంగుల వెరిఫికేషన్ మరియు రీ అసైన్మెంట్ కొరకు ఆదేశాలు జారీ చేసి ఉన్నారు. పెన్షన్ కేటగిరీ కింద రాష్ట్ర ప్రభుత్వం వారు ఆరోగ్య పెన్షన్లు మరియు వికలాంగుల పెన్షన్లను వెరిఫికేషన్ మరియు అసైన్మెంట్ కొరకు ఆదేశాలు జారీ చేయడమైనదని, ఆదేశాల ప్రకారం ప్రత్యేక వైద్య బృందాలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు ద్వారా సదరన్ క్యాంపు నిర్వహించి పెన్షన్ దారుల అర్హతను వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి గ్రామస్థాయిలో పంచాయతీ సెక్రెటరీ ద్వారా మండల స్థాయిలో ఎంపీడీవో ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ డా.వెంకట ప్రసాద్, డిసిహెచ్ ఎస్. డా. పద్మాంజలి, డిఆర్డిఏ పిడి శ్రీదేవి, అడిషనల్ పిడి డిఆర్డిఏ రవి, జిల్లా సర్వేలెన్స్ అధికారి అనిల్ కుమార్, ఆర్ బిఎస్ కె కోఆర్డినేటర్ డా.సి రవి, మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు, మెడికల్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఓట్ చోర్ గద్ది చోడ్‌లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త




**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో పీసీసీ అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశానుసారం డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో ఓట్ చోర్ గద్ది చోడ్ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పిలుపుమేరకు దేశంలో ఎలక్షన్ కమిషన్ చేస్తున్నటువంటి ఓట్ల చోరీ, ఈవీఎం ట్యాంపరింగ్లా వ్యవహారంలో ఎలక్షన్ కమిషన్ వ్యవహరిస్తున్న శైలి స్వతంత్ర భారతదేశం యొక్క విశ్వసనీయతకు గొడ్డలి పెట్టువంటిదని, ఓటు హక్కు అనేది సామాన్యమైన వ్యక్తికి, అదే విధంగా సంపన్నమైనటువంటి వ్యక్తికి ఒకే హక్కును కల్పిస్తుందని అటువంటి హక్కును ఈరోజు భారత ఎలక్షన్ కమిషన్ కాలు రాస్తుందని దీన్ని నిరసిస్తూ తిరుపతి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తిరుపతి నగరం నందు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తిరుపతి నగర అధ్యక్షులు గౌడ పేరు చిట్టిబాబు, పిసిసి ఉపాధ్యక్షులు రాంభూపాల్ రెడ్డి, పిసిసి జనరల్ సెక్రటరీ తమటం వెంకట నరసింహులు, ఓబిసి సెల్ జాతీయ కోఆర్డినేటర్ మురళి, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు శివశంకర్, కేకేసి జిల్లా అధ్యక్షులు బాలగురవం చిరంజీవి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సీతారాం, ఓబీసీ జిల్లా అధ్యక్షులు బాలరాజు, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు జ్యోతీశ్వర్ నాయక్, ఎన్ఎస్ యువై జిల్లా అధ్యక్షులు శివ బాలాజీ,గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త భాస్కర్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు దేవదానం, మురళి, జిల్లా కార్యదర్శి రాజన్, కేకేసి ప్రధాన కార్యదర్శి గురవయ్య, చిరంజీవి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్, తడ మండల అధ్యక్షులు భాస్కర్, తిరుపతి సిటీ ఎస్టీ సెల్ అధ్యక్షులు ధనంజయ పాల్గొన్నారు.

## దివ్యాంగులకు అండగా కూటమి ప్రభుత్వం

### రూ 1.5కోట్లతో బ్యాటరీ ట్రై సైకిల్ ఇతర పరికరాలు పంపిణీ

### ప్రభుత్వ విప్, మ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం, మేజర్‌న్యూస్:** దివ్యాంగులను అన్ని విధాలా కూటమి ప్రభుత్వం ఆదుకుంటామని, ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అలిన్కో సంస్థ వారు కుప్పం మండల పరిధిలోని దివ్యాంగులకు రూ 1.5 కోట్లతో బ్యాటరీ ట్రై సైకిల్, వీల్ చైర్, స్క్రీన్ రీడింగ్ సాఫ్ట్‌వేర్‌తో కూడిన స్మార్ట్ ఫోన్, వాకింగ్ స్టిక్, ట్రై సైకిల్లు సోమవారం స్థానిక బాలల ప్రభుత్వ పాఠశాలలో పంపిణీ చేశారు.దివ్యాంగులకు ఎన్డీఏ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని వివరించారు. ఆయన మాట్లాడుతూ మీ కష్టం నాకు తెలుసు. మీ సంకల్ప బలానికి సెల్యూట్. మీకు ఏ సమస్య వచ్చినా.. వెంటనే స్పందిస్తా. మీరు ఎల్లప్పుడూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాల'ని పిలుపునిచ్చారు. దివ్యాంగులు సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని, జీవితంలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. దివ్యాంగుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు రాజకుమార్, వెల్ఫేర్ ఏ.డి వినోద్, గోవిందరాజులు, శ్రీనివాసరావు, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ జిమ్ దాము, మైనార్టీ అధ్యక్షుడు జాకీర్, కడ నెంబర్ సతీష్, సుగుణమ్మ, సత్యేంద్ర శేఖర్, ఆర్ముగం, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.





# అమరావతి శ్రీ వేంకటేశ్వర ఆలయంలో పవిత్రోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి ( వేంకటపాలెం) శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఆగస్టు 19 నుండి 21వ తేదీ వరకు జరుగనున్న పవిత్రోత్సవాలకు సోమవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. లోక కల్యాణార్థం మొదటిసారిగా ఆలయంలో పవిత్రోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా సాయంత్రం విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, ఆచార్య ఋత్విక్ వరణము, సేనాధిపతి ఉత్సవం, మృత్సంగ్రహణం, అంకురార్పణ నిర్వహించారు. ఆగస్టు 19న ఉదయం పంచగవ్యారాధన, అకల్మష హోమం, వాస్తు పూజ, వాస్తు హోమం, స్నపన తిరుమంజనం, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, పవిత్ర ప్రతిష్ట అధివాసం, సర్వదైవత్య హోమం చేపడుతారు.ఆగష్టు 20న ఉదయం పుణ్యాహవాచనం, కుంభ ఆరాధన, ప్రధాన హోమములు, స్నపన తిరుమంజనం, పవిత్రాభిమంత్రణ, పవిత్ర సమర్పణము, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, మహా శాంతి హోమం, తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు. ఆగష్టు 21వ తేదీన ఉదయం పుణ్యాహవచనం, యాగశాల వైదిక కార్యక్రమములు, స్నపన తిరుమంజనం, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి, కుంభ ప్రదక్షిణ, కుంభ సమర్పణం, విశేష ఆరాధన, ఆచార్య, ఆగమ సలహాదారు, ఋత్విక్కులకు బహుమానం, యాజమాన ఆశీర్వాచనం చేపడుతారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సూపరింటెండెంట్ ఎం.మల్లికార్జున, టెంపుల్ ఇన్స్పెక్టర్ ఏ.రామకృష్ణ, ఎం.సందీప్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



# నకిలీ వైద్యుడిపై డిఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీలు

## కుప్పంలో డిఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీలు

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మండలం పరిధిలో డిఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీలు చేశారు.ప్రథమ చికిత్స పేరుతో ఆసుపత్రి నిర్వహిస్తున్నారన్న ఫిర్యాదుతో నికిలీ వైద్యుల పై డిఎంహెచ్ఓ ఆధ్వర్యంలో సోమవారం దాడులు నిర్వహించారు. మల్లానూరు ఆనుకోని ఉన్న ఆవులనత్తం గేటు వద్ద ఎలాంటి పత్రాలు లేకుండా చదివిన ఇంటర్ తో ప్రజలకు వైద్యం అందిస్తు ఆర్.ఎం.పి వైద్యుడిగా అవతారం ఎత్తి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ ఆర్ఎంపి వైద్యుడు తమిళనాడుకు చెందిన వడివేలు ఆర్.ఎం.పి ఆసుపత్రిని డిఎంహెచ్ ఓ సీజ్ చేశారు.వైద్యపరంగా ఎలాంటి అర్హత లేకుండా వచ్చిరాని వైద్యం చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ క్లినిక్లు నడుపుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడితే చట్టపర చర్యలు తప్పవని డిఎంహెచ్ఓ గంగాదేవి హెచ్చరించారు.ఆర్ఎంపీ బోర్డులు పెట్టుకుని స్థాయి పరిధి దాటి వైద్యం చేస్తున్న నకిలీ వైద్యుల పై ఎన్ఎంసీ చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ గంగాదేవి, డాక్టర్ సుభాష్ రాజ్, సూపర్వైజర్ వనజాక్షి, మరియు మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.





# అన్నదాత సుఖీభవకు రైతులు నమోదు చేసుకోండి

**- తొట్టంబేడు తాహసిల్దార్ భారతి**




**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు ప్రవేశపెడుతున్న అన్నదాత సుఖీభవ పథకంలో డబ్బులు రాని రైతులు ఆయా పంచాయతీలో సచివాలయ ల్లో నమోదు చేసుకోవాలని తొట్టంబేడు తాహసిల్దార్ భారతి ఒక ప్రకటనలో తెలిపారు. సెటిల్మెంట్ భూమి ఉండి అన్నదాత సుఖీభవ అందని రైతులు మాత్రమే. నమోదు చేసుకునేందుకు అర్హులు అని అన్నారు. పట్టాదారు ఆధార్ నెంబర్ తో పాటు పట్టాదారు పాసు పుస్తకం కూడా తీసుకొని వెళ్లి సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ దగ్గరకు నమోదు చేసుకోవాలన్నారు. ముందుగా సంబంధిత విఆర్ఓను సంప్రదించి పట్టాదారు పాసుబుక్ కి ఆధార్, ఫోన్ నెంబర్ లింక్ చేసుకోండి అన్నారు. పట్టాదారు మృతి చెంది ఉంటే వాళ్ల కుటుంబీకులు పేరున మార్చుకోవడానికి రెవెన్యూ అధికారులను సంప్రదించాలన్నారు. తొట్టంబేడు మండలం మొత్తం మీద 963 మంది లబ్ధిదారులకు అన్నదాత సుఖీభవ అందలేదన్నారు. వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# త్వరలో ఎస్వీయూ ముట్టడిస్తాం..

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఎస్వీయూలో సమస్యలను పరిష్కరించకపోతే త్వరలో వర్సిటీ పరిపాలనా భవనాన్ని ముట్టడిస్తామని ఎస్ఎఫ్ఐ వర్సిటీ కార్యదర్శి వినోద్ హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం వర్సిటీలోని సమస్యలపై కరపత్రం విడుదల చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్వీయూ పరిధిలో జరిగిన యూజీ, పీజీ పరీక్షా ఫలితాలు నెలలు గడుస్తున్న ప్రకటించకపోవడం దారుణమన్నారు. అలాగే వర్సిటీలోని వసతిగృహాలలో మెస్ బిల్లులు పేద విద్యార్థులు కట్టలేని స్థితికి పెంచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన ఆహారం సైతం హాస్టల్స్లో అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలపై అధికారులు స్పందించకుంటే త్వరలో పరిపాలనా భవనాన్ని ముట్టడించే కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీల కోఆర్డినేటర్ అశోక్, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అవగాహన లేకనే... ఆమోదం తెలిపా...

**ఆమోదాన్ని ఉపసంహరించుకుంటున్నా..**

**ఎస్వీయు పాలకమండలి సభ్యురాలు వి.జయంతి**



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఎస్వీయూలో 43 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను తొలగించడం బాధాకరమని, వర్సిటీ అధికారులకు తాను సమ్మతి తెలుపుతూ ఈ మెయిల్ ద్వారా పంపిణి లేఖను ఉపసంహరించుకుంటున్నానని పాలకమండలి సభ్యురాలు వి జయంతి పేర్కొన్నారు. ఈ మేరకు వీసీ అప్పారావుకు సోమవారం వినతిపత్రం సమర్పించారు. తాను అవగాహన లోపంతో ఆమోదం తెలపానని, విషయం పూర్తిగా అర్థం చేసుకున్నాక బాధపడి తన ఆమోదాన్ని ఉపసంహరించుకుంటున్నానని అందులో తెలిపారు. వర్సిటీలో సుదీర్ఘకాలం పనిచేస్తున్న సుమారు 43మందిని తొలగించడంతో వారి కుటుంబాలు వీధిన పడ్డాయని పేర్కొన్నారు. అధికారులు తక్షణం పాలకమండలి సమావేశం ఏర్పాటు చేసి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. వర్సిటీ ప్రతిష్టకు భంగం వాటిల్లకుండా తక్షణం తొలగించిన అకడమిక్ కన్సల్టెంట్లను విధులల్లోకి తీసుకోవాలని సూచించారు.

# ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్ రావాలని తిరుమలకు పాదయాత్ర

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటరెడ్డి కి అక్రమ మద్యం కేసులో బెయిల్ రావాలని అన్నమయ్య జిల్లా, పీలేరు నియోజకవర్గం నుంచి వైఎస్సార్సీపీ శ్రేణులు తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. సోమవారం మధ్యాహ్నం ఒక గంటకు చిత్తూరు జిల్లా రొంపిచెర్ల మండలంలోని రొంపిచెర్ల క్రాస్ రోడ్డుకు చేరుకుంది. ఈ సందర్భంగా రొంపిచెర్ల మండల జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి వారికి మద్దతు తెలియజేశారు. విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను బయటపెడుతున్నారని వైఎస్సార్సీపీ నాయకుల పై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని ఆరోపించారు. ఈ కేసులో ఈ కేసులు కోర్టులో నిలబడవన్నారు. అయితే వైయస్సార్సీపీ నాయకులను అరెస్టు చేసి ఆనందం పొందుతున్నారని విమర్శించారు. ఈ



పాదయాత్రలో రాష్ట్ర విద్యార్థి విభాగ ప్రచార కార్యదర్శి హరిప్రసాద్, అధికార ప్రతినిధి సుంకర చక్రధర్, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి మల్లీశ్వరి, మైనార్టీ మహిళా విభాగం నియోజకవర్గ కార్యదర్శి శాన్వాజ్ బేగం, లోకనాథ్ రెడ్డి, భువనేశ్వర్ రెడ్డి, కాలనీ చిన్ని, పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, షాకీర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.